


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

సమాజంపై రామోజీ ముద్ర ఎన్నటికీ చెరిగిపోదు
- సీఎం చంద్రబాబు 4

అది.. మీ కృషికి
తగిన గుర్తింపు
- రాకేష్ కలపాలకు
సీఎం చంద్రబాబు అభినందన



## పల్లాకు పితృవియోగం


- అనారోగ్యంతో మాజీ ఎమ్మెల్యే సింహాచలం కన్నుమూత
- విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్
- సమాచారం తెలియగానే ఫోన్‌లో పరామర్శ

2

రానున్న రెండేళ్లలో
## పదివేలమంది ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ
*- సీఎం చంద్రబాబు నాయుడు* 3

# పదండి ప్రజల్లోకి..!

- ఏడాది పాలనా విజయాలను ప్రజలతో పంచుకుందాం
- 12న రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు
- సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష
- వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై అమరావతిలో విస్తృత చర్చ
- ఏడాది పాలనలో స్పష్టమైన మార్పు చూపించాం..
- సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి
- ప్రభుత్వ పనితీరు, పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా..
- బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం..
- పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా
- ప్రపంచ యోగా డేలో పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలి..
- టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు



2

## జగన్ మాయరోగం కుదురుస్తాం



- మహిళల్ని అవమానించిన వారు..కాలగర్భంలో కలిసిపోతారు
- జగన్‌ది క్షమించరాని నేరం
- బే షరతుగా క్షమాపణ చెప్పాలి
- అమరావతిపై విషం చిమ్మితే తాడేపల్లి ప్యాలెస్‌పైనే పడుతుంది
- జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతల రాజధాని అది
- సాక్షి టీవీ వ్యాఖ్యలపై మంత్రి లోకేష్ మండిపాటు

3

## పారదర్శక వెబ్‌ఆప్షన్ విధానంతోనే టీచర్లకు మేలు!

- రాజకీయ జోక్యం, పైరవీకారులకు స్థానం ఉండదు
- టీచర్ల సర్వీసుకు అనుగుణంగా బదిలీలు, పదోన్నతులు
- ఏపీ చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 4,851 మందికి ప్రమోషన్లు

- వివరాలు 5లో...

## ఎన్టీఆర్ స్ఫూర్తి, కీర్తి, సిద్ధాంతాలు అజరామరం

- ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో టీడీపీ నేతల ఉద్ఘాటన
- మెల్‌బోర్న్‌లో ఘనంగా జరిగిన వేడుకలు
- పాల్గొన్న టీడీ జనార్ధన్, సోమిరెడ్డి, నందమూరి రామకృష్ణ

8

అమరావతిపై విషం చిమ్ముతున్న
## జగన్ సైకో బ్యాచ్
- సోమిరెడ్డి ఆగ్రహం

6

## మహిళలపై అసభ్య వ్యాఖ్యలతో సైకో బ్యాచ్ పైశాచిక ఆనందం
- మంత్రి గొట్టిపాటి మండిపాటు

5



## నాయకులపై విచారణ తరువాతే టీడీపీలో చేరికలు

- అధినేత చంద్రబాబు ఆదేశాలు
- పార్టీ నేతలందరికీ తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

వివరాలు 3లో..

## అత్యంత నీచం, జుగుప్సాకరం!

- అమరావతిపై, మహిళలపై దారుణ వ్యాఖ్యలు
- ఉచ్ఛనీచాలు మరిచి బరితెగించిన సాక్షి టీవీ
- కృష్ణంరాజు నోట..జగన్ మాటలు
- ఆడబిడ్డల ఉసురు తగిలి 11కు పరిమితమైనా మారని సైకో తీరు
- భగ్గుమన్న అమరావతి మహిళలు
- కొమ్మినేని, కృష్ణంరాజు చిత్రపటాలను చెప్పులతో కొడుతూ నిరసన
- చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు
- సాక్షి టీవీ అధినేత భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్



6

## పెట్టుబడులకు ఏపీ అనుకూలం

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత స్పష్టీకరణ
- ఏపీలో పెట్టుబడులకు 'కిటెక్స్ గార్మెంట్' ఆసక్తి
- త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ
- కేరళలోని కంపెనీ ప్రధాన కార్యాలయం సందర్శించిన మంత్రి
- సంస్థ నిర్వహణపై యాజమాన్యానికి ప్రశంసలు

3


## ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టాం

- కూటమి మొదటి ఏడాది పాలనలో తెచ్చిన మార్పులను వివరించిన మంత్రి సత్యకుమార్
- ఏడాది ముందు ప్రజారోగ్య రంగంలో అన్నీ ప్రతికూల పరిస్థితులే
- నేడు ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా వడివడిగా అడుగులు
- డిజిటల్ ఆరోగ్య సేవలు, ఎన్ఫోర్స్‌మెంట్‌పై దృష్టి

4

# పదండి ప్రజల్లోకి..!

- ఏడాది పాలనా విజయాలను ప్రజలతో పంచుకుందాం
- 12న రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు
- సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష
- వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై అమరావతిలో విస్తృత చర్చ
- ఏడాది పాలనలో స్పష్టమైన మార్పు చూపించాం...
- సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి
- ప్రభుత్వ పనితీరు, పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా...
- బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం....
- పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా
- ప్రపంచ యోగా డేలో పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలి...
- టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు



అమరావతి(చైతన్య రథం): రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించగలిగామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం తెదేపా నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. "పార్టీలో ప్రతిఒక్కరి పనితీరుపై సర్వేలుచేయిస్తున్నా. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి. వన్‌టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆలోచన. ప్రజలు అన్నీ గమనిస్తారు.. జాగ్రత్తగా ఉండాలి" అని సూచించారు.

'గత ప్రభుత్వంలో రాష్ట్రమంతటా నిరాశ,నిస్పృహ, చీకటి అలముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. అసమర్థ పాలనతో ఏపీని ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారు. మనం తీసు కునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మన ల్ని గెలిపించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు, నివేదికలు ఉంటాయి. మంచి చేస్తే అభినందిస్తా.తప్పు చేస్తే దూరం పెడతా. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వ హిస్తా. ఎవరు ఎంత అడ్డుపడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈనెల 12 లేదా 14లోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తాం" చంద్రబాబు తెలిపారు.

టెలి కాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియో జకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించారు. అదేరోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చిస్తారు.

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైంది. ఈ ఏడాదిలోనే రాష్ట్రంలో చాలామార్పు తీసుకొచ్చాం.

గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలుముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు.

1995, 2014లో కూడా ఇన్ని ఇబ్బందులు చూడలేదు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని అసమర్థ పాలనతో పాతాళానికి తొక్కేశారు. అయినా సమస్యలు చూసి పారిపోలేదు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి.

ప్రజలకు మనం చేసే మంచి చెప్పాలి. గత ప్రభుత్వ అరాచకాలను గుర్తు చేయాలి.

ప్రభుత్వ పనితీరు, పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా. ప్రతి సమాచారాన్నీ తెప్పించుకుంటున్నా.

మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యత గా పనిచేయాలి. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి.

ఎమ్మెల్యేగా గెలిచాం కదా అని ఎవరైనా ఓవర్ కాన్ఫిడెన్స్‌కు పోతే వారికే ఎక్కువ నష్టం జరుగుతుంది.

మీరు వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు అనేది నా ఆలోచన. అధికారంలో ఉన్న మనల్ని ప్రజలు అన్ని రకాలుగా గమనిస్తుంటారు. అందుకే జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

చంద్రబాబు ప్రసంగంలో ముఖ్యాంశాలు:

గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనకు ఓట్లువేసి గెలిపించారు. అధికారంలో ఉన్నప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి.

శాశ్వతంగా ప్రజలు మనతో ఉండేలా చూసు కోవాలి. ప్రజల్లో మరింత నమ్మకాన్ని కలిగించాలి.

ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు చేసి నివేదికలు తెప్పించుకుంటున్నా.

మంచి చేస్తే అభినందిస్తా, ప్రోత్సహిస్తా, అవకాశా లు కల్పిస్తా. తప్పుచేస్తే మాత్రం దూరం పెడతా! రాజీ లేదు. ఈవిషయాన్ని మీరు బాగా అర్థం చేసుకోవాలి.

ఏ ఒక్క వ్యక్తి చర్యలవల్లో వ్యవస్థకు నష్టం జరుగు తుందంటే అంగీకరించేది లేదు. 1995లో రాజకీయం గా నేను అనుసరించిన విధానం మంచి ఫలితాలను ఇచ్చింది.

మొదటిసారి ఎమ్మెల్యేలుగా అయిన వాళ్లు ఇవి తెలుసుకోవాలి. ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల్లో ఉండాలి. విమర్శలకు, వివాదాలకు, ఆరోపణలకు దూరంగా ఉండాలి.

మెజారిటీ ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ పనితీరుతో ప్రజలకు దగ్గరయ్యారు. వీరివల్ల పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తోంది.

అయితే ఒకరిద్దరు వల్ల అక్కడక్కడా నష్టం కూడా జరుగుతోంది. ఒకరి కోసం పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందంటే మాత్రం అలాంటి నేతలను దూరం పెడతాను.

కొన్ని సందర్భాల్లో అడ్మినిస్ట్రేషన్‌లో తప్పుల వల్ల, అధికారుల తీరువల్ల కూడా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది. మంత్రులు ఈ విషయంలో మరింత బాధ్యతగా ఉండాలి. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పే.

త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు పెడతా. పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి. మంచిచెడులు తెలుసుకుని బాధ్యతగా పనిచేయాలి.

ఏడాది పాలన పూర్తైన సందర్భంగా 12న రాష్ట్రంలో ఎన్డీయే తరుపున 175 నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలి.

ఎన్డీయే ఎంపీలు, ఎమ్మెల్యేలతో అమరావతిలో సాయంత్రం 5 గంటలకు సమీక్షా సమావేశ ఏర్పాటు చేస్తున్నాం.

మనం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.

గత పాలకులు విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని సర్వ శక్తులు ఒడ్డి ముందుకు తీసుకెళ్తున్నాం. ఆ ఫలితాలు అడ్డుకోవడానికి రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారు. అయినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు.

ఈనెల 12 లేదా 14లోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తాం.

అన్నదాత పథకం కూడా ఈ నెలలోనే ఇస్తాం. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం.

వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ అందించింది. అలాగని ఎప్పుడూ వాళ్లవైపు చూడకూ డదు. మనం నిలదొక్కుకోవాలంటే ఇంకా కష్టపడాలి.

రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు పాలనా అను మతులు ఇచ్చాం. తద్వారా 4.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

2027కి పోలవరం పూర్తవుతుంది. అమరావతి రాజధాని నిర్మాణం వేగంగా జరుగుతోంది.

కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్ల ప్యాకేజీ ఇచ్చింది. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పుతోంది.

నేను ఢిల్లీవెళ్లిన ప్రతిసారి కేంద్రమంత్రులతో సమా వేశమై పరిస్థితులు, ఉన్న అవకాశాలు వివరిస్తున్నాను.

మనకు పదవులకంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. అందుకే చేయూతనివ్వండని కోరుతున్నాను.

పోలవరం - బనకచర్ల అనుసంధానంతో అద్భుత ఫలితాలు వస్తాయి. దీనివల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి నష్టం కలగదు.

గోదావరిలో వృథాగా కలిసే 3వేల టీఎంసీ నీటిలో 200టీఎంసీ మాత్రమే మనం వినియోగించుకుం టాం. తెలుగు ప్రజలు ఎక్కడున్నా నాకు అందరూ ముఖ్యమే.

తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదిపై కట్టిన ఏ ఒక్క ప్రాజెక్టునూ తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించలేదు. కొందరు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టాలని చూస్తున్నారు.

ఈనెల 21న విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాం. ఒకేచోట 5 లక్షల మందితో యోగా డే నిర్వహిస్తున్నాం.

అదే రోజున రాష్ట్రవ్యాప్తంగా లక్షచోట్ల యోగా నిర్వహిస్తాం. యోగా అందరి జీవితంలో భాగ స్వామ్యం కావాలి. ఇది మన సంపద, వారసత్వం.

పార్టీ కార్యకర్తలందరూ యోగా దినోత్సవంలో పాల్గొనాలి. ఇది ఏ మతానికి సంబంధించినది కాదు. ఆరోగ్య రక్షణకోసం చేసేది.

## బక్రీద్ శుభాకాంక్షలు: సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు 'ఈద్ ముబారక్' చెప్పారు సీఎం చంద్రబాబు నాయుడు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. 'త్యాగ బుద్ధిని, నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తోంది. నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించేవారే నిజమైన దైవభక్తులుగా చెప్పవచ్చు. హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని 'బక్రీద్' సందర్భంగా కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు.

## పల్లాకు పితృవియోగం

- అనారోగ్యంతో మాజీ ఎమ్మెల్యే సింహాచలం కన్నుమూత
- విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్
- సమాచారం తెలియగానే ఫోన్‌లో పరామర్శ



అమరావతి(చైతన్య రథం): టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం శనివారం కేర్‌ఆస్పత్రిలో వైద్యం తీసు కుంటూ కన్నుమూశారు.ఆయనకు 93సంవత్సరాలు. వయసురీత్యా కొంతకాలం అనారోగ్యంతో కేర్ ఆస్పత్రిలోనే వైద్యం తీసుకుంటున్నారు. శనివారం పరిస్థితి విషమించడంతో ఆస్పత్రిలోనే తుది శ్వాస విడిచారు. పల్లా శ్రీనివాస్ తండ్రి పల్లా సింహాచలం మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం ప్రక టించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవం తుడిని ప్రార్థించారు. పల్లాకు పితృవియోగం సమాచా రం తెలియడం తోనే.. సీఎం చంద్రబాబు తొలుత ఫోన్‌లో పరామర్శించారు. విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా 1994లో గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి సింహాచలం కృషి చేశారని కొనియాడారు. పల్లా కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలిపారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతిపట్ల ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రగాఢ సంతాపం తెలిపారు. 1989 నుంచీ తెలుగుదేశం పార్టీకి సింహాచలం అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. 1994లో జరిగిన ఎన్నికల్లో విశాఖ పట్నం-2 ఎమ్మెల్యేగా విజయం సాధించి నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేసిన సందర్భాన్ని గురు చేసుకుంటూ.. సింహాచలం సౌమ్యుడిగా పేరు సాధించారన్నారు. ఎమ్మెల్యేగా ప్రజలకు అన్ని విధాలా అండగా నిలిచారన్నారు. సింహాచలం ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. పల్లా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జగన్ మాయరోగం కుదురుస్తాం

- మహిళల్ని అవమానించిన వారు.. కాలగర్భంలో కలిసిపోతారు
- జగన్‌ది క్షమించరాని నేరం
- బే షరతుగా క్షమాపణ చెప్పాలి
- అమరావతిపై విషం చిమ్మితే తాడేపల్లి ప్యాలెస్‌పైనే పడుతుంది
- జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతల రాజధాని అది
- సాక్షి టీవీ వ్యాఖ్యలపై మంత్రి లోకేష్ మండిపాటు

అమరావతి (చైతన్యరథం): అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌పైనే పడుతుందని జగన్‌రెడ్డిని విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ హెచ్చరించారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. అమరావతి దేవతల రాజధాని కాదు.. అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన కథనాలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ స్పందించారు. మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమంటూ హెచ్చరించారు.

మహిళలను ఇంత ఘోరంగా మీ సాక్షి మీడియాలో ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ జగన్‌ను ప్రశ్నించారు. అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ ధ్వజమెత్తారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. అది భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు. జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని



మతాల దేవతలు, దేవుళ్ల కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు.

అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమీ గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

---

రానున్న రెండేళ్లలో పదివేలమంది

## ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఏఐ వ్యవస్థ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు



ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఐటీ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఎన్విడియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సంస్థ మద్దతుతో నైపుణ్య శిక్షణ అందించనున్నట్టు తెలిపారు. రాబోయే రెండేళ్లలో 10 వేలమంది ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ఏపీనుంచి 500 ఏఐ స్టార్టప్‌లు ప్రారంభం కానున్నాయన్నారు. విద్య, నైపుణ్యం నుంచి పరిశోధన, ఆవిష్కరణ వరకు ఏపీ పునాది వేస్తోందని చంద్రబాబు నాయుడు ఆ పోస్టులో వివరించారు.

## త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

- మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): త్యాగం, అనురాగం, దాన గుణాలను పెంపొందించే పండుగ ఈద్ అల్ అదా (బక్రీద్) సందర్భంగా అందరికీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. నిస్వార్థమైన ఆత్మీయ అనుబంధాలను వ్యాపింపజేయడమే బక్రీద్ పండుగ ముఖ్యోద్దేశం అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రవక్త ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించుకుందామన్నారు.



---

## నాయకులపై విచారణ తరువాతే టీడీపీలో చేరికలు

- అధినేత చంద్రబాబు ఆదేశాలు
- పార్టీ నేతలందరికీ తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో చేరికలకు ఆ పార్టీ అధిష్ఠానం బ్రేక్ వేసింది. ఇక హైకమాండ్ అనుమతి లేకుండా ఎవర్నీ చేర్చుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది.ఇతర పార్టీల నాయకులను టీడీపీలోకి చేర్చుకునే ముందు తప్పనిసరిగా వారిగురించి కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు పార్టీ నాయకులందరికీ రాష్ట్రఅధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమాచారమిచ్చారు. అధినేత ఆదేశాల గురించి తెలియజేశారు. పార్టీలో చేరాలనుకునే నాయకుల గురించి సమాచారం ఇస్తే.. వారి గురించి కేంద్ర కార్యాలయం పూర్తిగా విచారణచేసిన తర్వాత పార్టీ అనుమతితో వారిని పార్టీలోకి ఆహ్వానించాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని తెలుగుదేశంపార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు.. జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, జోనల్ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు,నియోజకవర్గ పరిశీలకులు..అందరూ గమనించాలని పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



## పెట్టుబడులకు ఏపీ అనుకూలం

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత స్పష్టీకరణ
- ఏపీలో పెట్టుబడులకు 'కిటెక్స్ గార్మెంట్' ఆసక్తి
- త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ
- కేరళలోని కంపెనీ ప్రధాన కార్యాలయం సందర్శించిన మంత్రి
- సంస్థ నిర్వహణపై యాజమాన్యానికి ప్రశంసలు



అమరావతి (చైతన్యరథం): టెక్స్ టైల్స్ రంగంలో ప్రపంచ శ్రేణి దిగ్గజ కంపెనీ కిటెక్స్ గార్మెంట్స్ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ యాజమాన్యం భేటీ కానుందని వెల్లడించారు.కేరళలోని కొచ్చిలో ఉన్న కిటెక్స్‌గార్మెంట్స్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సవిత శనివారం సందర్శించారు. అక్కడ తయారవుతున్న దుస్తులను పరిశీలించి, ఉద్యోగులతోనూ మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిటెక్ గార్మెంట్స్ చైర్మన్ సాబు జాకబ్‌తో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరవాత ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గంగా మారిందన్నారు. కేవలం పది నెలల కాలంలో రూ. 9.70లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఏపీకి తరలొచ్చాయన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలన సాగుతోందన్నారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్, నీటి సౌకర్యం సహా అన్ని మౌలికవసతులు కల్పనకు తమకూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యంగా ఏపీలో చేనేతరంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇటీవలే నూతన టెక్స్‌టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కేరళలో పెట్టుబడుదారులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కిటెక్స్ యాజమాన్యంతో భేటీ అయినట్లు మంత్రి సవిత వెల్లడించారు. సత్యసాయి జిల్లాలో కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు సమీపంలో బెంగుళూరు విమానాశ్రయంతో పాటు కృష్ణపట్నం పోర్టు, రైల్వే కనెక్టివిటీ కూడా ఉందని, దీనివల్ల ఉత్పత్తుల ఎగుమతులకు ఎంతో అవకాశముందన్నారు.కర్నూల్లో పత్తి ఎక్కువగా ఉత్పత్తవుతోందని, కిటెక్స్ గార్మెంట్స్‌కు కావాల్సిన రా మెటీరియల్ అక్కడి నుంచే సరఫరా చేయొచ్చునని మంత్రి సవిత వెల్లడించారు.

### కిటెక్స్ నిర్వహణ భేష్

కిటెక్స్ గార్మెంట్ నిర్వహణపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు.లాభార్జనతో కాకుండా నైతిక విలువలతో వ్యాపార నిర్వహణ చేస్తోందన్నారు. 15 వేల మంది ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా గౌరవ స్తుందడంపై కిటెక్స్ యాజమాన్యాన్ని కొనియాడారు. చేనేత రంగంలో కేరళలో అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న సంస్థగా నిలిచిందన్నారు. దుస్తుల తయారీలో ప్రపంచంలో రెండో అతిపెద్ద సంస్థగా కిటెక్స్ గుర్తింపుపొందిందన్నారు.ఇటీవలే తెలంగాణా లో కిటెక్స్ రూ.3,600కోట్లు పెట్టుబడులు పెట్టిందని,ఆ రాష్ట్ర టెక్స్‌టైల్స్ ఉత్పత్తిలో 15శాతం వాటా ఈ సంస్థదేనని మంత్రి సవిత వెల్లడించారు.

### ఏపీలో కిటెక్స్ పెట్టుబడులపై హర్షం

ఏపీలోనూ కిటెక్స్‌పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేస్తూ, సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో సీఎం చంద్రబాబుతో భేటీకి ఏర్పాటు చేస్తామన్నారు. సీఎంతో భేటీలో తమ పెట్టుబడి ప్రణాళికలను కిటెక్స్ యాజమాన్యం వివరించనుందన్నారు. ప్రపంచ శ్రేణి సంస్థ కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టంచేశారు.

అంతకుముందు మంత్రి సవిత కిటెక్స్‌గార్మెంట్స్ ప్రధాన కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆమెతో పాటు ఆ సంస్థ ఎండీ సాబు జాకబ్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## అది.. మీ కృషికి తగిన గుర్తింపు

**- రాకేష్ కలపాలకు సీఎం చంద్రబాబు అభినందన**

అమరావతి (చైతన్య రథం): అమెరికన్ సొసైటీ ఫర్ గ్యాస్ట్రో ఇంటెస్టినల్ ఎండోస్కోపీ అధికారిక జర్నల్ జిజీఐఈకి అసోసియేట్ ఎడిటర్‌గా ఏఐజీ హాస్పిటల్స్ సెంటర్ ఫర్ ఒబేసిటీ అండ్ మెటబాలిక్ థెరపీలో ఎండో స్కోపీ డైరెక్టర్ డాక్టర్ రాకేష్ కలపాల నియమితులవ్వడం సంతోషకరమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈమేరకు రాకేష్ కలపాలకు హృదయపూర్వక అభినందనలు తెలుపు తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఈ గుర్తింపు మీరు సాధించిన నైపుణ్యానికి, చేసిన కృషికి తగిన గౌరవం. ఆధు నిక వైద్య పరిశోధనలో భారత్‌యొక్క పెరుగుతున్న నాయ కత్వానికి ప్రపంచవ్యాప్త వెలుగు. మీరు సాధించిన విజయం మన తెలుగు సమాజానికి, దేశానికి అపారమైన గౌరవాన్ని తెచ్చిపెట్టింది. అంతర్జాతీయ వేదికపై భారతీయ వైద్య నైపు ణ్యానికి మీరు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు సంతోషిస్తూ.. మరిన్ని విజయాలు కొనసాగించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నా' అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సమాజంపై రామోజీ ముద్ర ఎన్నటికీ చెరిగిపోదు: సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి, పద్మవిభూషణ్ రామోజీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆ అక్షర యోధునికి నివాళి అర్పించారు సీఎం చంద్రబాబు నాయుడు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ..'నేడు ఆయన మన మధ్య లేకపోయినా.. విలువలతో కూడిన పాత్రికేయంతో, నిష్పక్షపాత జర్నలిజంతో సమాజంపై రామోజీరావు వేసిన ముద్ర ఎన్నటికీ చెరిగిపోదు. రామోజీరావు ఎగరేసిన అక్షర బావుటా నిత్య సత్యమై, నిత్య నూతనమై ప్రతి రోజూ ఉషోదయాన నినదిస్తూనే ఉంది. తలవం చని నైజం, వ్యాపారాల్లో కూడా సమాజహితం చూసిన వైనం ఆయనను సమున్నత స్థాయిలో నిలబెట్టింది. ఈనాడు సంస్థల ద్వారా అరాచక



వ్యవస్థలపై ఆయన చేసిన పోరాటాలు... ప్రజల సమస్యలపై ఆయన చేసిన యుద్ధాలు మీడియా రంగానికే తలమానికంగా నిలిచాయి. రామోజీ గ్రూపుఅంటేనే విశ్వసనీయతకు నిలువెత్తు రూపం. పత్రిక అంటే సమాచార స్రవంతి మాత్రమే కాద ని, ప్రజా ప్రయోజనాల కోసం పోరాడే ఖడ్గమని పాత్రికేయానికే కొత్త అర్థాన్నిచ్చిన మహర్షి రామోజీరావు. సమాజాన్ని అత్యంత ప్రభావితం చేసిన, సమాజాన్ని అనునిత్యం చైతన్యవంతం చేసి న వారిని స్మరించుకోవడం తెలుగు ప్రజలందరి బాధ్యత. ఒక్క మాటలో చెప్పాలంటే రామోజీరావు తెలుగు జాతి సంపద. ఆయన వెళ్లిపోయినా ఆయన నింపిన స్ఫూర్తి అందరిలో నిలిచే ఉంటుంది. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా నిత్య స్ఫూర్తిగా నిలిచే ఆయన జీవితాన్ని మార్గదర్శిగా భావించి ముందడుగు వేద్దాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టాం

- **కూటమి మొదటి ఏడాది పాలనలో తెచ్చిన మార్పులను అంకెలతో వివరించిన మంత్రి సత్యకుమార్**
- **ఏడాది ముందు ప్రజారోగ్య రంగంలో అన్నీ ప్రతికూల పరిస్థితులే**
- **నేడు భారీగా పెరిగిన వైద్య సిబ్బంది హాజరు, ఓపీ, ఐపీ సేవలు**
- **ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా వడివడిగా అడుగులు**
- **డిజిటల్ ఆరోగ్య సేవలు, ఎన్ఫోర్స్‌మెంట్‌పై దృష్టి**



విజయవాడ (చైతన్యరథం): ఏడాది క్రితం అధికారంలోకొచ్చినప్పుడు గత ప్రభుత్వ నిర్వాకాలతో ప్రజారోగ్య రంగంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల్ని అధిగమిస్తూ ఈ రంగంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గణనీయమైన మార్పు తేగలిగిందని వైద్యా రోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈనెల 12నాటికి కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకోనున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజారోగ్య రంగాన్ని గాడిలో పెట్టడానికి ఏడాదిగా వైద్యారోగ్య శాఖ చేసిన ప్రయత్నాల్ని, సాధించిన ఫలితాల్ని అంకెలతో సహా వివరించారు.

ఏడాది కాలంగా వైద్య సిబ్బందిలో క్రమశిక్షణ, జవాబుదారీతనాన్ని పెంచడానికి,కుంటుపడిన ప్రధాన ఆరోగ్య కార్యక్రమాల అమలులో వేగం పెంచి సత్ఫలి తాల్ని సాధించడానికి, మౌలిక సదుపాయాల కల్పన కు, రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచేందుకు, డిజిటల్ ఆరోగ్య సేవల్ని ప్రజలకందించడానికి కృషి చేసినట్లు మంత్రి వివరించారు.

### మార్పునకు కేంద్రం గుర్తింపు

2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కింద 30కి పైగా పథకాల్ని అమలు చేసిన తీరు, సాధించిన ఫలితాల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.100కోట్లను ప్రోత్సా హక బహుమతిగా విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ గుర్తింపు ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధత, పథకాల అమలులో అవలంబించిన భిన్న వైఖరికి అద్దం పట్టిందని, గతేడాదిలో ప్రభుత్వం తెచ్చిన మార్పునకు ఇది సాక్ష్యాత్కారమని మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి ఇలాంటి గుర్తింపు లభించలేదని, ప్రజారోగ్యం పట్ల ఈ రెండు ప్రభుత్వాల భిన్న వైఖరు లకు ఇదే నిదర్శనమని ఆయన అన్నారు.

### ఇతర వ్యత్యాసాలు

గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలందించ డానికి ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనల మేరకు దేశ వ్యాప్తంగా గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాన్ని చేపట్టారని, ఇందులో భాగంగా గత ప్రభు త్వం 3,000లకు పైగా ఈ మందిరాల్ని నిర్మించింద ని, దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 3,318భవనాల నిర్మాణాలకు కేంద్ర అనుమతి పొంది రూ.1,065 కోట్లతో నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రజారోగ్యా నికి మేలు చేసే క్రిటికల్ కేర్ బ్లాకులు గత ప్రభుత్వ హయాంలో 14 మాత్రమే మంజూరు కాగా, కూటమి ప్రభుత్వం అదనంగా మరో 10 సాధించిందని మంత్రి తెలిపారు. ఈవిషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ బ్లాకులపై ఇప్పటి వరకు అయిన రూ.90కోట్ల ఖర్చు లో కూటమి ప్రభుత్వం గత ఏడాదిలోనే రూ.62కోట్లు ఖర్చు చేసి తన విశిష్టతను చాటుకుందని మంత్రి వివరించారు.

### రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యం పెంపు

రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని మీడియాకు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీల్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా, కూటమి ప్రభుత్వం ఒక ఏడాదిలోనే అటు వంటి మరో 13కేంద్రాల్ని ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. సర్వజనాసుపత్రుల్లో ఈ సామర్థ్యాన్ని పెం చేందుకు కూటమి ప్రభుత్వం గత ఏడాదిలో 3,200 లకు పైగా ఆధునిక పరీక్షా పరికరాల్ని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు.

రోగ నిర్ధారణ పరీక్షల్ని ప్రజల ఇంటి వద్దే చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రభావవంతమైన చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా 104 సంచార వైద్య వాహనాల ద్వారా ఇళ్ల వద్దనే 47 పరీక్షలు చేస్తారని, ఈ దిశగా పైలెట్ ప్రాజెక్టు అమలు చేయబోతున్నా మని మంత్రి ప్రత్యకుమార్ యాదవ్ తెలిపారు.

### రోగాల నివారణ దిశగా కృషి

రోగాల అనంతరం చికిత్స కంటే రోగాల నివారణ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్న ఆలోచనతో రోగుల మరణాలకు ప్రధాన కారణమవుతున్న క్యాన్స ర్, గుండె సంబంధిత వ్యాధుల నివారణకు కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని మంత్రి తెలిపారు. అదే రీతిన నవ సమాజ స్థాపనకు ప్రధాన కారకులయ్యే స్కూలు విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని ముందుగానే గుర్తించి తగు నివారణ చర్యల్ని చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా స్క్రీనింగ్ చేపట్టామని, ఈ కార్యక్రమాలు మంచి ఫలితాల్నిస్తున్నాయని మంత్రి వివరించారు.

### కూటమి ప్రభుత్వం తెచ్చిన మార్పునకు ఇతర నిదర్శనాలు

గతేడాదిగా వైద్య రంగంలో కూటమి ప్రభుత్వం చేసిన కృషి వలన వచ్చిన మార్పునకు సంకేతంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ కింది వివరాల్ని ఉదహరించారు.

1) ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది హాజరు 2023-24లో నమోదైన దానికంటే గతేడాదిలో 7.42 శాతం నుండి 14.20 శాతానికి పెరిగింది.
2) సిబ్బంది హాజరు మెరుగవడంతో ఓపీ సేవలు 8 శాతం మేరకు, ఐపీ సేవలు 17.61 శాతం మేరకు పెరిగాయి
3) రోగ నిర్ధారణ పరీక్షల్లో 7.20 శాతం వృద్ధి నమోదైంది.
4) ఈ మార్పుల కారణంగా ప్రభుత్వాసుపత్రుల సేవల పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం భారీగా పెరిగినట్లు ఐవిఆర్ఎస్ సర్వేల్లో వెల్లడైంది
5) ప్రభుత్వ వైద్యులు,ఇతర సిబ్బంది కొరతను తగ్గిం చేందుకు కూటమి ప్రభుత్వం 8,619నియామకా ల్ని చేపట్టి 2,362మంది వైద్యుల్ని, 209 మంది ఇతర సిబ్బందిని ఇప్పటికే నియమించింది
6) ఎన్సీడీ 3.0సర్వేలో భాగంగా రాష్ట్రంలో 18 ఏళ్ల వయసుకు మించి ఉన్న 4.1 కోటి జనాభాలో 2.71 కోట్ల మందికి నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు చేశారు.
7) రాష్ట్రంలోని 69లక్షల మంది స్కూలు విద్యార్థుల్లో 58 లక్షల మందికి వివిధ లోపాల్ని గురించి సర్వే చేశారు.
8) గుండె పోటు వచ్చిన వారికి అత్యంత కీలకమైన మొదటి గంటలో టెనెక్టిప్లేస్ అనే ఇంజక్షన్ ఇచ్చి స్టెమీ ప్రోగ్రాం కింద 2,650 మంది విలువైన ప్రాణాల్ని కాపాడగలిగాం.

### గత ప్రభుత్వ వారసత్వం

గత ప్రభుత్వ నిర్వాకాలు, అక్రమాలతో గాడి తప్పిన ప్రజారోగ్య వ్యవస్థను వారసత్వంగా స్వీకరించిన కూటమి ప్రభుత్వం పైన వివరించిన మార్పులను సాధించడం విశేషమని మంత్రి వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ వైఖరి, హామీల దాంబికం..అమలులో డొల్లతనం అన్న రీతిగా సాగిందని, దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధుల దారి మళ్లింపు, రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకపోవడం వంటి చర్యలతో ప్రజారోగ్య రంగం పలు సమస్యలపాలైందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. రూ.8,400కోట్ల ఖర్చుతో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ఒకే సారి నిర్మిస్తామంటూ డ్రామాలు ఆడి, అధికారం నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 14శాతం మాత్రమే ఖర్చు చేసిం దని, అదే రీతిన రూ.12,000 కోట్ల ఖర్చుతో నాడు-నేడు కార్యక్రమంపై నానా హంగామా చేసి పదవి నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు చేసిందని మంత్రి వివరించారు.

ఈవిధంగా గత ప్రభుత్వం,ప్రస్తుత కూటమి ప్రభు త్వం ప్రజారోగ్యం పట్ల అవలంబించిన భిన్న వైఖరుల ను వివరిస్తూ, ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం తెచ్చిన మార్పును సోదాహరణంగా వివరించారు.

ఈ విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆలోచనల మేరకు ఆరోగ్యాంధ్రప్రదేశ్‌ను సాధించే దిశగా పయనిస్తున్నామని, రానున్న కాలంలో డిజిటల్ ఆరోగ్య సేవలు,ఆహార పదార్థాలు, నాణ్యమైన మందుల్ని ప్రజలకు సరఫరా చేసేందుకు ఎన్ఫోర్స్‌మె ంట్ యంత్రాంగాన్ని పటిష్టంచేసే విషయంపై దృష్టి సారిస్తామని మంత్రి సత్యకుమార్‌యాదవ్ వెల్లడించారు

వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, కమిషనర్ డాక్టర్ జి.వీరపాండియన్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు

# పారదర్శక వెబ్‌ఆప్షన్ విధానంతోనే టీచర్లకు మేలు!

- రాజకీయ జోక్యం, పైరవీకారులకు స్థానం ఉండదు
- టీచర్ల సర్వీసుకు అనుగుణంగా బదిలీలు, పదోన్నతులు
- ఏపీ చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 4,851 మందికి ప్రమోషన్లు

అమరావతి (చైతన్యరథం): అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మానవప్రమేయం లేకుండా పూర్తి పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించగా, కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఈ విధానంపై తప్పుడు ప్రచారానికి దిగి టీచర్లను గందరగోళానికి గురిచేస్తున్నారు. వెబ్ ఆప్షన్ విధానంలో ఎటువంటి రాజకీయ జోక్యం, పైరవీలకు తావు ఉండదు. ఉపాధ్యాయుల సర్వీసు ఆధారంగా మాత్రమే వారి బదిలీలు, పదోన్నతులు ఉంటాయి. ఈ విషయంలో ఎటువంటి వదంతులను నమ్మవద్దని పాఠశాల విద్యాశాఖ విజ్ఞప్తి చేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా 4,853 ప్రమోషన్లు ఆన్‌లైన్ ద్వారా ఎటువంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా ప్రభుత్వం పూర్తిచేసింది. రాష్ట్రంలో కొత్తప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఏడాది మరింత పారదర్శకంగా ఉండేందుకు ఉపాధ్యాయ సంఘాలతో పలుమార్లు సంప్రదింపులు జరిపాక ఉపాధ్యాయ బదిలీల చట్టం అమలులోకి తెచ్చింది. ఇందులో అన్ని బదిలీలను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చేయాలని నిబంధనగా పెట్టారు. ఈ ఏడాది మే 21 నుండి జూన్ 10 వరకు బదిలీ షెడ్యూల్ ఖరారు చేశారు. దీనిద్వారా ఇప్పటివరకు 35,235 బదిలీలు పూర్తయ్యాయి.

## 2025లో అమలైన కొత్త సాంకేతికతలు

ఈ ఏడాది ఆన్ లైన్ బదిలీల ప్రక్రియలో టీచర్లకు పలు వెసులుబాట్లు కల్పించారు. మండల కేంద్రం నుంచి దూరం ఆధారంగా స్కూళ్లను చూపించారు. దీనివల్ల టీచర్లకు దగ్గర స్కూల్ ఎంచుకునే అవకాశం కలిగింది. 150-200 స్కూల్స్ ఉండే క్లస్టర్లలో ఖాళీలను ఎంచుకునే సౌలభ్యం కల్పించారు. ఎన్ని సార్లయినా ఎంపికలను సేవ్ చేసుకునే అవకాశం కల్పించారు. బలవంతపు బదిలీ అయిన వారు మాత్రం ఖచ్చితంగా కన్ఫర్మ్ చేయాలి. వెబ్ ఆప్షన్ వాడకం విధానం వివరించే వీడియో అందుబాటులో ఉంచారు. టీచర్లకు అన్ని స్థాయిలలో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేశారు.

## మ్యాన్యువల్ కౌన్సిలింగ్‌లో అన్నీ ఇబ్బందులే

మ్యాన్యువల్ కౌన్సెలింగ్‌లో ప్రధానంగా కొత్తగా వచ్చే ఖాళీలు తక్షణమే చూపించకపోవడం వల్ల సీనియర్ టీచర్లు అవకాశం కోల్పోతారు. దీనివల్ల వారికి అన్యాయం జరుగుతుంది. మ్యాన్యువల్ కౌన్సెలింగ్‌లో రోజుకు 400-500 మందికి మాత్రమే కౌన్సిలింగ్‌కు అవకాశం ఉంటుంది. ఫలితంగా షెడ్యూల్‌లోగా బదిలీలు, పదోన్నతులు పూర్తిచేయడం కష్టంగా మారుతుంది. మహిళలు, వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో ఉన్న టీచర్లు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి కౌన్సిలింగ్ సెంటర్ల వద్ద పడిగాపులు కాయాల్సి ఉంటుంది. ఇది ఏరకంగానూ ఉపాధ్యాయులకు ప్రయోజనకరం కాదు.

## 2015లోనే ఆన్ లైన్ విధానానికి శ్రీకారం

1998 ముందు జిల్లాపరిషత్, మండలపరిషత్ పాఠశాలల్లో టీచర్ల బదిలీలను జిల్లాపరిషత్ ఛైర్మన్లు, ప్రభుత్వ పాఠశాలల్లో బదిలీలను జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈఓ) నిర్వహించేవారు. ఆ తర్వాత మండల, జిల్లాపరిషత్ టీచర్ల బదిలీల బాధ్యతను డీఈఓల అధీనంలోకి తీసుకొచ్చారు. అదే ఏడాదిలో బదిలీలకు కౌన్సెలింగ్ వ్యవస్థ ప్రారంభమై, 2014 వరకు కొనసాగింది. అయితే మ్యాన్యువల్ కౌన్సెలింగ్‌లో రాజకీయ జోక్యంతోపాటు ఎక్కువ శ్రమ, సమయం, వనరుల వృథా జరుగుతుంది. ఈ సమస్యలను అధిగమించేందుకు 2015లో వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఇది కౌన్సిలింగ్ వ్యవస్థలో పారదర్శకత, నమ్మకాన్ని తీసుకువచ్చింది. అదేవిధానాన్ని గత ప్రభుత్వం కూడా కొనసాగించింది. 2021లో సుమారు 38,000 బదిలీలు, 2023లో సుమారు 44,000 బదిలీలు ఆన్‌లైన్ ద్వారా జరిగాయి.



## మహిళలపై అసభ్య వ్యాఖ్యలుతో సైకో బ్యాచ్ పైశాచిక ఆనందం


- మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపాటు

అమరావతి (చైతన్యరథం): మహిళలపై వైసీపీ భజన బృందం, సైకో బ్యాచ్ అసభ్య వ్యాఖ్యలు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డలను అవమానించేలా మాట్లాడిన ఏ వ్యక్తినైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల ముసుగులో కొందరు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అవినీతి సొమ్ముతో స్థాపించిన సాక్షి మీడియాలో కూర్చుని చేసిన వ్యాఖ్యలు యావత్ మహిళా లోకాన్నే తీవ్ర మనోవేదనకు గురి చేశాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 స్థానాలకు పరిమితం చేసి బుద్ధి చెప్పినా సిగ్గురాలేదని, ఇంకా అమరావతి, ఆ ప్రాంత మహిళా రైతులపై విషం కక్కడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. టీవీ చర్చలు ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలని అన్నారు. జుగుప్సాకర వ్యాఖ్యలతో మహిళలను కించపరిచేవారు మనుషులేనా అని నిలదీశారు. గత పాలకులు ఎక్కడి నుంచి పాలన చేశారని, అమరావతి నుంచి కాదా అని ప్రశ్నించారు. వైసీపీ అధినేత జగన్‌కు మహిళల పట్ల గౌరవం లేకనే తన పార్టీ నేతల్ని కూడా విలువల్లేని వారిగా తయారు చేశారన్నారు. మహిళలపై మరో మారు నోరు జారితే వేరే రూపంలో బదులు చెప్పాల్సి ఉంటుందని మంత్రి గొట్టిపాటి హెచ్చరించారు.

# పల్లా సింహాచలం మృతి తీరని లోటు

## - మంత్రి డోలా సంతాపం





అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం మృతి పట్ల సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి సంతాపం వ్యక్తం చేశారు. పల్లా కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విశాఖ నియోజకవర్గ అభివృద్ధికి సింహాచలం చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. టీడీపీకి ఎనలేని సేవలందించారన్నారు. పల్లా సింహాచలం ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నామన్నారు.

## వర్ల రామయ్య సంతాపం

పేద, బడుగు వర్గాలకు ఎనలేని సేవ లందించిన మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లా సింహాచలం మరణం చాలా బాధాకరం అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సంతాపం



వ్యక్తం చేశారు. ఆయన మృతి ఉత్తరాంధ్ర టీడీపీకి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తూ, ఆయన కుమారుడైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కి వర్ల రామయ్య ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సింహాచలం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి: యనమల

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం మృతి పట్ల పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ట్రేడ్ యూనియన్ నాయకుడిగా శ్రామిక వర్గాలకు విశేష సేవలందించిన సింహాచలం ఆ తర్వాత కాలంలో శాసనసభ్యుడిగా గాజువాక ప్రాంత ప్రజలకు సేవలందించారని కొనియాడారు.



తెలుగు దేశం పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. సింహాచలం మృతి ఉత్తరాంధ్ర కు తీరని లోటన్నారు. భగవంతుడు పల్లా సింహాచలం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ పల్లా శ్రీనివాసరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ బీద



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం గారి మరణం విచారకరమని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సంతాపం వ్యక్తం చేశారు. పల్లా సింహాచలం 1989 నుండి తెలుగుదేశం పార్టీకి సేవలను అందించి, పార్టీ బలోపేతం కోసం శ్రమించారన్నారు. 1994 ఎన్నికల్లో విశాఖ పట్నం - 2 నియోజకవర్గం శాసన సభ్యులుగా గెలుపొందిన సింహాచలం.. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టి ప్రజల మన్ననలను పొందారన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా నాయకుడు, సౌమ్యుడుగా పల్లా సింహాచలం గారు గుర్తింపు పొందారు. వారు లేని లోటు పూడ్చలేనిదని బీద సంతాపం వ్యక్తం చేశారు.

## జవహర్ దిగ్భ్రాంతి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్ జవహర్ పేర్కొన్నారు.



ఎమ్మెల్యేగా ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి సింహాచలం. పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

# అత్యంత నీచం, జుగుప్సాకరం!

- అమరావతిపై, మహిళలపై దారుణ వ్యాఖ్యలు
- ఉచ్ఛనీచాలు మరిచి బరితెగించిన సాక్షి టీవీ
- కృష్ణంరాజు నోట.. జగన్ మాటలు
- ఆడబిడ్డల ఉసురు తగిలి 11కు పరిమితమైనా మారని సైకో తీరు
- భగ్గుమన్న అమరావతి మహిళలు
- కొమ్మినేని, కృష్ణంరాజు చిత్రపటాలను చెప్పులతో కొడుతూ నిరసన
- చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు
- సాక్షి టీవీ అధినేత భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్



అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డి విసురుతున్న ఎంగిలి మెతుకులు తింటున్న విశ్వాసం చూపించడానికి.. తమ వయసు, బుద్ధి, జ్ఞానం అన్నీ మర్చిపోయిన కొంతమంది లేకి మనుషులు అధ:పాతాళానికి దిగజారిపోతున్నారు. తమ ఇళ్లల్లో ఆడవాళ్లు ఉంటారని.. తమ తల్లులు, భార్యలు, చెల్లెళ్లు, అక్కలు సహా ఎంతోమంది ఆడవాళ్లు తమ జీవితంలో ముడివేసుకుని ఉంటారని వారు కనీసం ఆలోచించలేకపోతున్నారు. పబ్లిక్‌గా టీవీలో కూర్చుని అత్యంత అసహ్యంగా మాట్లాడుతున్నారు.

జగన్‌కు చెందిన సాక్షి టీవీలో జరిగిన ఒక చర్చలో అమరావతి వేశ్యల రాజధాని.. అమరావతిలో ఉన్న మహిళలంతా వేశ్యలంటూ కృష్ణంరాజు అనే ఊరుపేరూ లేని పత్రికను నడుపుకునే జర్నలిస్టు అంటే.. దానికి నిర్వాహకుడు కొమ్మినేని శ్రీనివాసరావు వంత పాడారు. అత్యంత జుగుప్సాకరంగా, ఘోరంగా ఉన్న ఈ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. వారిపై కేసులు పెట్టి అరెస్టు చేయాలంటూ అమరావతి మహిళలు నిరసనలు ప్రారంభించారు. ఇటీవల కిరణ్ అనే టీడీపీ కార్యకర్త.. జగన్ భార్య భారతీరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కేసులు పెట్టి చాలా రోజులు జైల్లో ఉంచారు. ఇప్పుడు అందరు మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని ఎలా వదిలి పెడతారన్న ప్రశ్నలు వస్తున్నాయి.

జగన్ పెంచి పోషిస్తున్న వైసీపీ బ్యాచ్‌కి అమరావతి మీద ద్వేషం ఇంకా తగ్గలేదు. మహిళల పట్ల నీచ భావం కూడా అదే స్థాయిలో ఉంది. ఈ రెండు మానసిక రుగ్మతలతో వచ్చే మాటలు ఇలాగే ఉంటాయి. ఇక్కడ సిగ్గు పడాల్సిన విషయం ఏమంటే ఒక మహిళ.. వైఎస్ భారతి యాజమాన్యంలోని సాక్షి మీడియాలో ఇలాంటి చర్చ చోటుచేసుకోవడం. సాక్షి డిబేట్‌లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు, కిరాయి బ్యాచ్.. మహిళలను కించపరుస్తూ అత్యంత నీచపు వ్యాఖ్యలు చేశారు. ఇది రాష్ట్ర మహిళల వ్యక్తిత్వం మీద జరిగిన దాడి. జగన్‌ని 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా మార్పు రాలేదు..తీరు మారలేదు. ఇటువంటి నీచులు సమాజానికి అత్యంత ప్రమాదకరం. జగన్ మోహన్ రెడ్డి కుంభకోణాలపై దర్యాప్తులో వెల్లడవుతున్న వాస్తవాలపై ప్రజాదృష్టి మళ్లించడానికే అమరావతిపై ఈ దుర్మార్గపు, నీచపు దాడి చేయించారు.

5 కోట్ల మంది భవిష్యత్తుతో ముడిపడిన రాష్ట్ర రాజధాని విషయంలో మొదటినుండి ఏదో విధంగా జగన్‌కు చెందిన సాక్షి మీడియా విషం చిమ్ముతూనే ఉంది. పునాదుల కోసం తవ్విన చోట కొద్దిగా నీళ్లు నిలిస్తే అమరావతి మునిగిపోయిందంటూ ప్రచారం చేశారు. ఐతే ఇప్పుడు అమరావతి మీద సాక్షి మీడియా విష ప్రచారం అత్యంత నీచ స్థాయికి చేరుకుంది. సాక్షి టీవీ నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో రెగ్యులర్‌గా పాల్గొనే కృష్ణంరాజు అనే రాజకీయ విశ్లేషకుడు అమరావతిని 'వేశ్యల రాజధాని' అని వ్యాఖ్యానించడం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ఆయన వైసీపీ మద్దతుదారు అన్నది బహిరంగ రహస్యం. అమరావతిని దేవతల రాజధాని అని కూటమి ప్రభుత్వం పేర్కొనడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దేవతలు అంటే హిందూ దేవతలా, క్రిస్టియన్ దేవతలా, ముస్లిం దేవతలా అని వెటాకారాలాడిన కృష్ణంరాజు.. అమరావతి ప్రాంతంలో సెక్స్ వర్కర్స్ ఎక్కువ అని వార్తలు వచ్చాయని.. ఇక్కడ హెచ్ఐవీ బాధితులు కూడా ఎక్కువే అని.. అందుకే అమరావతిని వేశ్యల రాజధాని అనాల్సి ఉంటుందని.. దాన్ని దేవతల రాజధాని అని ఎలా అంటారని ప్రశ్నించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. అమరావతి మీద ఇంకెంత కాలం విషం చిమ్ముతారంటూ జగన్, ఆయన బ్యాచ్ మీద మహిళలతో పాటు సామాన్య ప్రజలు కూడా మండిపడుతున్నారు.

ఆడవాళ్లను వేశ్యలు అన్న ఈ కృష్ణంరాజు ఎవరు? జగన్‌కి దగ్గరుండి ప్రెస్‌మీట్లకు, సోషల్ మీడియాలో ట్వీట్లకు స్క్రిప్ట్స్ రాసి ఇచ్చే పేటీఎం బ్యాచ్‌లో ఒకరు. ప్రతినిత్యం తాడేపల్లిలో ఉంటూ జగన్ వెంట తిరుగుతూ ఉండే కృష్ణంరాజుతో జగనే ఉద్దేశపూర్వకంగా అమరావతి మహిళలపై నీచాతినీచమైన దుష్ప్రచారం చేయించాడనే వాదన కూడా వినిపిస్తోంది. రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీలహననం చేయించినందుకు, అమరావతిలో అధికంగా వున్న బీసీ, ఎస్సీలను అవమానించినందుకు భారతితో పాటు జగన్ కూడా వెంటనే క్షమాపణ చెప్పాలనే డిమాండ్ వస్తోంది. స్వార్థ రాజకీయం కోసం ఇంత నీచానికి దిజారిన జగన్ వైఖరిని ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, రాజకీయాలకతీతంగా అందరూ ఖండించాలి. ఈ తీవ్ర నేరపూరిత ప్రచారంపై ప్రభుత్వం, మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తగు చర్యలు తీసుకోవాలి.

## భగ్గుమన్న అమరావతి మహిళలు

దీనిపై అమరావతిలో రైతులు, మహిళలు భగ్గుమన్నారు. కృష్ణంరాజు, కొమ్మినేని చిత్రపటాలను చెప్పులతో కొట్టి తమ ఆగ్రహం వెలిబుచ్చారు. తుళ్ళూరు ఉద్యమ శిబిరం నుంచి శనివారం వందలాదిమంది పాదయాత్రగా బయలుదేరి తూళ్ళూరు పోలీస్ స్టేషన్‌లో సాక్షి ఛానల్, కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ కృష్ణంరాజు మీద ఫిర్యాదు చేశారు. వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తామందరం కూడా అమరావతిలోనే ఉంటున్నామని, కనుక అతను తమని ఉద్దేశించే ఆ విదంగా మాట్లాడారని భావిస్తున్నామన్నారు. సాటి మహిళలని ఉద్దేశించి ఇంత చులకనగా సాక్ష మీడియాలో మాట్లాడించినందుకు ఆ ఛానల్ అధినేత భారతి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే సాక్షి స్టూడియోలను ముట్టడిస్తామని, మహిళల గురించి అంత చులకనగా మాట్లాడిన జర్నలిస్ట్ కృష్ణంరాజుని చెప్పులతో కొట్టి గాడిదపై ఊరేగిస్తామని మహిళలు హెచ్చరించారు.

సాక్షి ఛానల్‌లో వైసీపీ నేతలు పని గట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రైతులు, మహిళలపై విషం చిమ్ముతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్స్ వర్కర్లు, వేశ్యలు అని నీచంగా మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. మీరంతా వచ్చి ఇక్కడ నీచమైన పనులు చేసి వెళ్లారా. మీ ఇళ్లల్లో ఆడవాళ్లు లేరా.. మిమ్మలను చెప్పుతో కొట్టాలి. మమ్మల్ని వేశ్యలు అంటారా, ఎయిడ్స్ కేంద్రాలు ఉన్నాయని అంటారా. గత ఐదేళ్లల్లో జగన్ చేసిన పాపాలకు 270 మంది రైతులు చనిపోయారు. ఆడవాళ్లను గౌరవించలేని వాడు అసలు మగాడే కాదు. భారతీ రెడ్డి ... మీ ఆయన్ను అదుపులో పెట్టుకో.. నిన్ను తిట్టినప్పుడు మేమంతా తప్పు అని చెప్పాం. ఇప్పుడు మీ సాక్షిలో మమ్మల్ని తిట్టిస్తావా.

ఈ కార్యక్రమంపై భారతీ రెడ్డి మాకు క్షమాపణ చెప్పాలి. మాధ్యమాల్లో నుంచి ఆ వీడియోను తొలగించాలి. 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే సాక్షి కార్యాలయాలను ముట్టడిస్తాం. కృష్ణంరాజును అరెస్టు చేయాలి. లేదంటే అతడి ఇంటికి వెళ్లి చెప్పులతో కొడతాం. అమరావతి దేవతల రాజధాని కాదా. అసలు కృష్ణంరాజు అనే వ్యక్తి జర్నలిస్టా. సాక్షి డిబేట్‌లో ఇంత దారుణ వ్యాఖ్యలు చేస్తే భారతీ రెడ్డి స్పందించరా. ఒక మహిళగా ఈ ఘటనపై ఆమె క్షమాపణ చెప్పాలి. నీ భర్త జగన్‌కు ఎలాగూ సిగ్గు లేదు... నువ్వు అయినా మహిళగా స్పందించు. పోలీసులు కృష్ణంరాజుపై, కొమ్మినేనిపై చర్యలు తీసుకోవాలి. లేదంటే మళ్ళీ అమరావతి నుంచి మరో ఉద్యమం మొదలవుతుంది. జగన్ నీచ రాజకీయాలు మానుకో... లేదంటే నువ్వు, నీ భార్య రోడ్ల మీద తిరగలేరని రాజధాని మహిళలు తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

## అమరావతిపై విషం చిమ్ముతున్న జగన్ సైకో బ్యాచ్

### - సోమిరెడ్డి ఆగ్రహం

అమరావతి (చైతన్యరథం): ప్రజా రాజధాని అమరావతిపై జగన్ రెడ్డి, ఆయన సైకో బ్యాచ్ పెంచుకున్న ద్వేషం మరోసారి స్పష్టంగా వెల్లడయిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. అమరావతినే కాదు..రాష్ట్రంలోని ఆడబిడ్డలందరినీ ఘోరంగా అవమానించేలా వ్యాఖ్యలు చేయించడం వైసీపీ



చెత్తరాజకీయాలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన చేతిలో నాశనానికి గురైన అమరావతి పునర్నిర్మాణాన్ని జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నాడని సోమిరెడ్డి దుయ్యబట్టారు. అందుకే విషం కక్కడం, కక్కించడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సోమిరెడ్డి అన్నారు.

చైతన్యరథం

## పొగాకుకు పట్టిన చీడపురుగు జగన్‌రెడ్డి..

# రైతన్నకు అండగా చంద్రబాబు



రైతులను కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందంటూ సాక్షి పత్రిక ప్రచురించిన "రైతుపై సర్కారు పగాకు" అనే తప్పుడు కథనం పూర్తిగా నిరాధారమైనది.. రాజకీయ ప్రయోజనాల కోసం వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం మాత్రమే. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పొగాకు రైతులకు ఆర్థికంగా మేలు చేకూరుస్తూ ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తోంది. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో పొగాకు రైతుల జీవ నోపాధి దెబ్బతిని ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసి వారికి అన్యాయం చేసి అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసింది. కానీ, చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తూ.. పొగాకు సాగుకు స్వాతంత్ర్యం తెచ్చి రైతుకు ఆర్థికంగా భరోసా కల్పిస్తోంది.

### జగన్‌రెడ్డి పాలనలో రైతులకు అన్యాయం

2020-21 సీజన్‌లో వైసీపీ ప్రభుత్వం పొగాకు రైతులను విస్మరించి తక్కువ గ్రేడ్ హెచ్‌డీ బర్లీ పొగాకుకు కొనుగోలుదారులు లేకుండా చేసింది. క్వింటాకు రూ.7,500-రూ.8,500 మధ్య ధరలు దిగజారాయి. 30 శాతం పొగాకు తిరస్కరణతో రైతులు ఆర్థిక ఊబిలో మునిగిపోయారు. కొవిడ్-19 సమయంలో అసమర్థ నిర్వహణ వల్ల రైతులు ఉత్పత్తి ఖర్చులను కూడా భరించలేకపోయారు. ఈ దౌర్జన్యం బాపట్ల, గుంటూరు, పల్నా డు, ప్రకాశం జిల్లాల రైతుల జీవనోపాధిని నాశనం చేసింది.

### రైతులకు అండగా చంద్రబాబు తీసుకున్న చర్యలు

2024-25 సీజన్‌లో హెచ్‌డీ((హార్వెల్ డీబైక్సో రియో (గ్రాండే) బర్లీ పొగాకు సాగు 65,000 ఎకరాల్లో (26,000 హెక్టార్లు) జరిగి 75 మిలియన్ కిలోల ఉత్పత్తి సాధించిం ది. బాపట్ల జిల్లా 49,714 ఎకరాల్లో 55.43 మిలియన్ కిలోలతో అగ్రస్థానంలో ఉంది. ఇప్పటివరకు 21 మిలియన్ కిలోలు కొనుగోలు చేయగా..54.18 మిలియన్ కిలోల స్టాక్ రైతుల వద్ద నిల్వ ఉంది. జగన్ హయాంలో రైతులు ఎదుర్కొన్న అన్యాయాన్ని సరిది ద్దేందుకు చంద్రబాబు తక్షణ చర్యలు తీసుకుంటూ చొరవ చూపిస్తున్నారు.

1. ఏడు మార్కెట్ యార్డులతో స్థిరమైన మార్కెట్: జగన్ హయాంలో మార్కెట్ అవకాశాలు కోల్పోయిన రైతులకు చంద్రబాబు గుంటూరు, ప్రకాశంలోని పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడు, చిలకలూరిపేట, మద్దిపాడు యార్డుల ద్వారా జూన్ 6 నుంచి 75 మిలియన్ కిలోల సేకరణను ప్రారంభించారు. దాని ఫలి తంగా రైతులకు స్థిరమైన మార్కెట్ హామీ కల్పించారు.
2. మద్దతు ధరతో ఆర్థిక భరోసా: జగన్‌రెడ్డి హయాంలో క్వింటాకు రూ. 7,500-రూ.14,500 మధ్య ధరలు దిగజారి రైతులు నష్టపోయారు. కానీ, చంద్రబాబు 2024-25లో లోగ్రేడ్ ఆకులకు రూ.4,000-రూ.5,000, మధ్యస్త/టాప్‌గ్రేడ్ రకాలకు రూ.12,000 మద్దతు ధరలను నిర్ధారించారు. ఐటీసీ, జీపీఐ సంస్థలు 30 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు అంగీకరించాయి. కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని గత మే 24న మంత్రి సమీక్షలో ఆదేశించారు.
3. పొగాకు బోర్డు చురుకైన చర్యలు: జగన్ హయాంలో పొగాకు బోర్డు నిర్వహ ణ వైఫల్యంతో రైతులు దెబ్బతిన్నారు. కానీ, చంద్రబాబు ఆదేశాలతో పొగాకు బోర్డు కంట్రోల్ రూమ్ (0863-2358531), వాట్సాప్ గ్రూప్, సర్వే యాప్‌తో రైతుల స్టాక్ వివరాలను నమోదు చేస్తూ రోజువారీ సమీక్షలతో కొనుగోళ్లను వేగవంతం చేస్తోంది. ఈ ఏడాది మే 16న ముఖ్యమంత్రి, మే 24న వ్యవసాయ శాఖ మంత్రి సమీక్షలు నిర్వహిం చి కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.
4. ధరల స్థిరీకరణ నిధితో రక్షణ: వైసీపీ రైతుల నష్టాలను విస్మరించగా, చంద్ర బాబు రూ.550 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ద్వారా హెచ్‌డీ బర్లీ రైతులను ఆదు కుంటున్నారు.
5. రైతు భరోసా కేంద్రాలతో సమస్యల పరిష్కారం: జగన్ హయాంలో రైతుల సమస్యలను గాలికొదిలేసిన వైసీపీ అబద్ధాలతో విష ప్రచారం చేస్తూ కూటమిపై నిందలు వేస్తోంది. కానీ, చంద్రబాబు రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకేఎస్) ద్వారా సాంకేతిక సల హాలు, మార్కెట్ సమాచారం, ఆర్థిక సహాయం అందిస్తూ రైతుల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నారు.
6. ఆర్థిక సహాయంతో రైతులకు బలం: జగన్ హయాంలో రైతులు ఆర్థిక భారంతో నష్టపోగా.. చంద్రబాబు రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ. 12,500 ఇచ్చేలా చర్యలు చేపట్టారు. రైతులకు సున్నా వడ్డీ రుణాలతో ఆదుకుంటు న్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20,000 పెట్టుబడి సాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.
7. సీటీఆర్‌ఐతో అధిక దిగుబడి రకాలు: వైసీపీ రైతుల సంక్షేమాన్ని విస్మరిం చగా.. చంద్రబాబు సెంట్రల్ టొబాకో రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీటీఆర్‌ఐ)తో కలిసి ఏబీవీ-12 వంటి అధిక దిగుబడి రకాలను అభివృద్ధి చేస్తూ హెచ్‌డీ బర్లీ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నారు.
8. ఎగుమతుల డిమాండ్‌తో లాభాలు: జగన్ హయాంలో ఎగుమతులు తగ్గి డిమాండ్ లేని పరిస్థితి ఉండగా, సీఎం చంద్రబాబు ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ బలో పేతం చేయడంతో కూటమి పాలన చేపట్టిన తర్వాత 2024 ద్వితీయార్థంలో 2.5 లక్షల టన్నుల పొగాకు ఎగుమతులతో రైతుల ఆదాయం గణనీయంగా పెరిగింది.
9. ఐటీసీ, జీపీఐతో స్థిరమైన ఆదాయం: వైసీపీ హయాంలో కొనుగోలుదారుల కొరతతో రైతులు నష్టపోయారు. కానీ, చంద్రబాబు ఆదేశాలతో రైతులకు స్థిరమైన ఆదాయానికి భరోసా కల్పించేలా ఐటీసీ, జీపీఐ సంస్థలు 30 మిలియన్ కిలోల హెచ్‌డీ బర్లీని కొనుగోలు చేయనున్నాయి.
10. ఆరు సబ్-కమిటీలతో పర్యవేక్షణ: జగన్‌రెడ్డి రైతుల సమస్యలను పట్టించు కోకుండా విస్మరించగా, చంద్రబాబు నాయకత్వంలో ఆరు సబ్ కమిటీలు 75 మిలియన్ కిలోల కొనుగోళ్లను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నాయి.

### రైతులకు న్యాయం, సాగుకు స్వాతంత్ర్యం

జగన్‌రెడ్డి హయాంలో పొగాకు రైతులు అన్యాయం జరిగింది. ఆర్థిక సంక్షోభంతో అలమటించారు. కానీ, చంద్రబాబు కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి పొగా కు సాగును బలోపేతం చేస్తూ ఆర్థికంగా రైతులకు మేలు చేకూరేలా చర్యలు తీసుకుంది. రైతు భరోసా కేంద్రాలు, ఈ-వేలం వ్యవస్థ, ధరల స్థిరీకరణ నిధి, సర్వే యాప్ వంటి చర్యలతో రైతుల జీవనోపాధిని కాపాడుతోంది. జగన్ హయాంలో పొగాకు రైతులకు జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం చరమగీతం పాడుతోంది. ఈ శనివారం కూడా ప్రత్యేక వ్యవసాయ ప్రధాన కార్యదర్శి 14 పొగాకు కంపెనీలతో సమావేశం నిర్వహించి కొనుగోళ్ల లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

*- టి.నిర్మలాజ్యోతి, అనలిస్ట్*

### రాష్ట్రంలో హెచ్‌డీ బర్లీ పొగాకు ఉత్పత్తి, కొనుగోళ్లపై నివేదిక ఇది

**2024-25లో హెచ్‌డీ బర్లీ పొగాకు సాగు విస్తీర్ణం/ఉత్పత్తి**

| సీరియల్ నెంబర్ | పొగాకు రకం | సాగువిస్తీర్ణం(ఎకరాలు) | ఉత్పత్తి(మిలియన్ కిలోలు) |
|---|---|---|---|
| 1. | ఎఫ్‌సీవీ | 2,45,248 | 216 |
| 2. | వైట్‌బర్లీ | 1,49,300 | 150 |
| 3. | హెచ్‌డీ బర్లీ | 65,000 | 75 |
| | మొత్తం | 4,59,548 | 441 |

- ఎఫ్‌సీవీ పొగాకు సాగు, ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతులు పొగాకు బోర్డు పర్యవేక్షణలో మాత్రమే జరుగుతుంది. ఇప్పటివరకు 20 శాతం కొనుగోలు పూర్తయింది.
- తేలిక నేలల్లో సాగవుతున్న తెల్ల బర్లీ (వినుకొండ బర్లీ)ని పొగాకు కంపెనీలు 100 శాతం బై బ్యాక్ ఏర్పాటుతో రైతుల వద్ద కొనుగోలు చేసి ఎగుమతి చేయడం జరుగుతోంది. ఇప్పటివరకు 90 శాతం కొనుగోలు పూర్తయింది.

**2023-24/2024-25 సంవత్సరాల్లో హెచ్‌డీ బర్లీ కొనుగోళ్ల వివరాలు**

| సీరియల్ నెంబర్ | సంవత్సరం | సాగు(ఎకరాలు) | ఉత్పతి (మిలియన్ కిలోలు) | లోగ్రేడ్ ధర క్వింటాకు | మీడియం/టాప్ గ్రేడ్ ధర క్వింటాకు |
|---|---|---|---|---|---|
| 1 | 2023-24 | 41,175 | 52.00 | 7500-8500 | 14,000-15,500 |
| 2 | 2024-25 | 65,000 | 75.00 | 2500-4000 | 8,500-12000 |
| ప్రస్తుతం ప్రభుత్వం నిర్ధేశించిన లోగ్రేడ్, మధ్యస్త/టాప్ గ్రేడ్‌ను క్వింటాకు) ఈ కింది విధంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. | | | | 4000-5000 | 12,000 |

# ఎన్టీఆర్ స్ఫూర్తి, కీర్తి, సిద్ధాంతాలు అజరామరం

- 2024లో టీడీపీ గెలుపునకు ఎన్నారైల కృషి మరువలేనిది
- ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో టీడీపీ నేతల ఉద్ఘాటన
- మెల్‌బోర్న్‌లో ఘనంగా జరిగిన వేడుకలు
- పాల్గొన్న టీడీ జనార్ధన్, సోమిరెడ్డి, నందమూరి రామకృష్ణ



మెల్‌బోర్న్ (చైతన్యరథం): ఆస్ట్రేలియాలోని ప్రధాన నగరాలలో ఒకటైన మెల్‌బోర్న్‌లో 'ఎన్నారై తెలుగు దేశం, స్థానిక తెలుగు సాంస్కృతిక సంస్థ'ల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుక వేలాది మంది ఆహూతుల మధ్య ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.స్థానిక కళాకారులు ఎన్టీఆర్, బాలకృష్ణ చిత్రాల పాటలు పాడి అందర్నీ అలరించారు. 'దాన వీరశూరకర్ణ' చిత్రంలోని 'చిత్రం భళారే విచిత్రం' పాటకు రూప అనే నృత్యకారిణి అద్భుతంగా నర్తించారు.

కాగా, ఈ కార్యక్రమంలో ఇండియా నుంచి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, సినీ నటుడు నారా రోహిత్, అశ్విన్ అట్లూరి, తదితరులు పాల్గొన్నారు.

***తెలుగువారి సత్తా చాటిన ఎన్టీఆర్: రామకృష్ణ***

ఈ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగువారి సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చాకనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై తెలుగులో రాసిన బోర్డులు వెలిశాయి. ఎన్టీఆర్ స్ఫూర్తి ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీకి ఉంటుంది. ఎన్టీఆర్ బాటలోనే నారా చంద్రబాబు నాయుడు నడుస్తున్నారు. తెలుగువారు ఎక్కడుంటే తెలుగుదేశం పార్టీ అక్కడుంటుందన్నారు.

***ఇదో గొప్ప అవకాశం: సోమిరెడ్డి***

ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఓ గొప్ప అవకాశం అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. 2024లో ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నారైలు తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి గెలుపునకు చేసిన కృషి గురించి ఎంత చెప్పినా తక్కువే. 2019-24 మధ్య ఏపీలో అవినీతి, రాక్షస పాలన సాగింది. నా మీద 18 కేసులు పెట్టి, నన్ను జైలుకు పంపారు. గతంలో నేను వైఎస్సార్, నేదురుమల్లి ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు గట్టిగా ఫైట్ చేసినా వారు కేసులు పెట్టలేదు. జగన్ హయాంలో పరిస్థితి అరాచకంగా ఉండేది. జగన్ జమానాలో 'మద్యం' కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు కొల్ల గొట్టారు. నాసిరకం బ్రాండ్లతో ఎంతో మంది అమాయకుల ఉసురు తీశారు. నా నియోజకవర్గంలోనే 68 మంది ప్రాణాలు పోగొట్టుకొన్నారు. కొత్త ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తోంది. సీఎం చంద్రబాబుకి ఇపుడు యువనేత లోకేష్ అండగా, తోడుగా ఉన్నారు. లోకేష్ పని తీరు చూసి ముగ్ధుడైన ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ఆయన కుటుంబాన్ని ఆహ్వానించి వారితో 2 గంటలపాటు గడిపారంటేనే.. ఆయన ఎంత సమర్ధవంతంగా పని చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చునని సోమిరెడ్డి పేర్కొన్నారు.

***భరతమాత ముద్దుబిడ్డ ఎన్టీఆర్: టీడీ జనార్ధన్***

సినిమాల్లోగానీ, రాజకీయాల్లోగానీ అందరకీ అన్న ఎన్టీఆర్.. ఆయనకు ఆయనేసాటి అని టీడీ జనార్ధన్ అన్నారు. ప్రపంచ సినీ చరిత్రలోనే ఎన్టీఆర్ ధరించినన్ని వైవిధ్యభరిత సాంఘిక, చారిత్రక, జానపద, పౌరాణిక పాత్రల్ని మరెవ్వరూ ధరించలేదు. సమాజంలోని అన్ని పాత్రలు ఆయన పోషించారు. అంతేకాదు.. సినిమాలకు దర్శకత్వం వహించారు. నిర్మాణంలో పాలు పంచుకొన్నారు. తన సొంత సినిమాల్లో తోటి ఆర్టిస్టులకు స్వయంగా మేకప్ వేసేవారు. ఇన్ని పాత్రల్ని నిర్వహించడం ఆయనకే సాధ్యమైంది. సినిమాలలో నిలదొక్కుకొనే సమయంలోనే.. రాయలసీమ ప్రాంతంలో కరువొస్తే దర్శక, నిర్మాతలకు చెప్పకుండానే.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తన ప్రథమ కర్తవ్యం అని భావించి తోటి కళాకారులతో కలిసి నాటకాలు వేసి, జోలెపట్టి విరాళాలు సేకరించి కష్టాల్లో ఉన్న వారిని ఆదుకొన్నారు. ఆ క్రమంలో 'నిర్మాత' ఆగ్రహాన్ని చవి చూడాల్సి వచ్చినా వెరవకుండా.. ఆ సంస్థ నుండి బయటకొచ్చి.. సొంత సంస్థ ఏర్పాటు చేసి సొంత సినిమాలు తీసిన భరతమాత ముద్దుబిడ్డ ఎన్టీఆర్. చైనాతో జరిగిన యుద్ధం, దివిసీమ తుఫాను వంటి విపత్కర స్థితులలో ప్రజలకు అండగా నిలబడిన మనవతావాది అన్న ఎన్టీఆర్. సినిమాల్లో నాయక, ప్రతినాయకల పాత్రలు రెండూ ధరించిన ఏకైక నటుడు ఎన్టీఆర్. 32 సంవత్సరాలలో 330 చిత్రాల్లో నటించారు. ఏడాదికి సగటున 10 చిత్రాల్లో నటించిన గొప్ప నటుడు. 100 రోజులు ఆడిన ఎక్కువ చిత్రాల్లో నటించిన ఏకైక నటుడు అన్న ఎన్టీఆర్. పెద్ద ఎత్తున ఆదాయం వచ్చే సమయంలోనే.. దానిని లెక్కచేయక ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయ ప్రవేశం చేశారు. ఎండనక, వాననక 30,000 కిలోమీటర్లు రాష్ట్రవ్యాప్తంగా ఏసీలేని చైతన్యరథంలో పర్యటించారు. ప్రజలను చైతన్య పరిచారు. అవినీతి పాలనకు అంతం పలకాలని కోరారు. 'రా.. తెలుగుదేశం పిలుస్తోందిరా' అంటూ పిలిస్తే ఆయన వెంట ప్రజలు పరుగులు తీశారు. అఖండ మెజార్టీతో గెలిపించారు. అధికారంలోకి వచ్చాక ఆయన ప్రవేశపెట్టిన పథకాలు చరిత్ర సృష్టించాయి. పేదవాడి ఆకలి తీర్చాలని, పక్కా గూడు అందించాలని తపించి.. ఆ విధంగానే చేశారు. 2 రూ. కిలో బియ్యం, పక్కా గృహాలు, జనతావస్త్రాలు.. మొదలైన ఎన్నో విశిష్ట పథకాలు ప్రవేశపెట్టారు. ప్రజలకు ఆహార భద్రత కల్పించాలన్న మహోన్నత లక్ష్యాన్ని 40 ఏళ్ల క్రితమే సంకల్పించారు. ఇపుడు ప్రపంచం అంతా ఆహార భద్రత గురించి మాట్లాడుతోంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సంక్షేమ పెన్షన్‌లు అందించారు. ఆనాడు స్వల్ప బడ్జెట్‌లోనే నెలకు రూ. 30ల పెన్షన్‌లు ఇచ్చారు. ఇప్పుడు దాని విలువ రూ. 6,600 ఉంటుంది. ఎన్టీఆర్ తర్వాత ఇపుడు నారా చంద్రబాబునాయుడు సామాజిక పెన్షన్లు నెలకు రూ. 4,000 చొప్పున అందిస్తున్నారు. ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వడం కోసం ఎన్టీఆర్ ఆనాడే కృష్ణ, పెన్నా నధుల్ని అనుసంధానం చేసి తెలుగుగంగ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులు కట్టారు. ఎన్టీఆర్ వచ్చేవరకు.. దేశంలో నదుల అనుసంధానం గురించి ఆలోచించిన నాయకుడేలేరు. ఇపుడు ప్రధాని నరేంద్రమోదీ.. నదుల అనుసంధానం గురించి మాట్లాడుతున్నారు. 2014లో చంద్రబాబు పట్టిసీమ ఎత్తిపోతలు చేపట్టి గోదావరి, కృష్ణా నదుల్ని అనుసంధానించారు. ఇపుడు బనకచర్ల ద్వారా గోదావరి నీటిని రాయలసీమకు తరలించే బృహత్తర కార్యక్రమాన్ని చంద్రబాబు చేపట్టారు. సముద్రంలో కలిసే నీటిని సమర్ధవంతంగా వినియోగంలోకి తెచ్చే ప్రణాళిక రూపొందించారు. అన్న ఎన్టీఆర్ వచ్చాకనే.. మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. 40 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నేడు దేశానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. అన్న ఎన్టీఆర్ పాలసీలు, పథకాల్ని నేడు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారంటే.. ఆయన ముందుచూపు, సంకల్పం అర్థమవుతోంది. ప్రజలు పన్నులరూపంలో చెల్లించే డబ్బుకు ధర్మకర్తగా వ్యవహరించారు. పాత అంబాసిడర్‌లోనే ప్రయాణం చేశారు. కొత్తకార్లు కొనడానికి ఒప్పుకోలేదు. తనని అప్రజాస్వామికంగా ఇందిరాగాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దించివేసినపుడు నెలరోజులపాటు ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం చేసి తిరిగి అధికారంలోకి వచ్చి.. తన సత్తా ఏమిటో ఇందిరా గాంధీకి తెలియజెప్పారు. ఆ క్రమంలోనే.. దేశంలోని కాంగ్రెసేతర పార్టీలను లెఫ్ట్, రైట్ అనే తేడా లేకుండా ఏకతాటిపైకి తెచ్చారు. అన్నట్టుగానే 1989లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఓటమిలో కీలక పాత్ర పోషించారు. ప్రాంతీయ పార్టీ అధినేత అయినప్పటికీ దేశ సమగ్రతకు కృషి చేసిన జాతీయతా భావాలు గలిగిన జాతీయ నాయకుడిగా కీర్తి పొందారు. ఎన్టీఆర్ జీవితం మహోన్నతమైనది, మహోజ్జ్వలమైంది. ఆయన స్ఫూర్తి, విధానాలు, సిద్ధాంతాలు నేటికీ ఆచరణీయం. అందువల్లనే ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవితాలలోని ముఖ్య ఘట్టాలను గ్రంధస్థం చేసి భావితరాలకు అందిస్తున్నాం. తెలుగువారి అస్థిత్వం, ఆత్మగౌరవం.. ఆయన ద్వారానే ప్రపంచానికి తెలిసింది. నాలాంటి యువతకు రాజకీయ జన్మనిచ్చారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి పోలిట్‌బ్యూరో స్థాయి వరకు ఎదగడానికి, ఆప్కాబ్ చైర్మన్ వంటి పదవులు రావడానికి ఆయనే కారణం. ఆ మహానుభావుడి రుణం తీర్చుకోవడానికే నేను.. ఎన్టీఆర్ లిటరేచర్ అండ్ గ్లోబల్‌నెట్ వర్కింగ్ అనే కమిటీ ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్టీఆర్ అభిమానుల్ని, పార్టీ వారిని ఒక వేదిక మీదకు తెచ్చి.. ఎన్టీఆర్ భావజాలాన్ని విశ్వవ్యాపితం చేస్తున్నాను. ఈ బృహత్తర కార్యక్రమానికి నాకు అండగా నిలుస్తున్న ప్రియతమ నేత నారా చంద్రబాబునాయుడుకి, నందమూరి బాలకృష్ణకి, నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. చివరగా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన మెల్‌బోర్న్ ఎన్నారై తెలుగుదేశం పార్టీకి, తెలుగు సంఘాల వారికి టీడీ జనార్ధన్ ధన్యవాదాలు తెలిపారు.

## యువతకు ఉపాధి పెంచేలా పర్యాటకాభివృద్ధి

**- ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ వెల్లడి**

**- శ్రీశైలం హరిత హొటల్ సందర్శన**



శ్రీశైలం (చైతన్యరథం): స్థానిక యువతకు శిక్షణ ఇస్తూ, పర్యాటక రంగాన్ని గ్రామీణాభివృద్ధికి వేదికగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. శ్రీశైలంలోని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖకు చెందిన హరిత హొటల్‌ను శనివారం ఆయన సందర్శించారు. హొటల్ సిబ్బందిని కలుసుకుని, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. హరిత హొటల్ భవనం, గదుల నిర్వహణ, పరిశుభ్రతా ప్రమాణాలు, సందర్శకులకు అందిస్తున్న వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారించి వివరాలు తెలుసుకున్నారు. పర్యాటకులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించాలనే దృష్టితో హొటల్ అభివృద్ధికి సంబంధించి పలు సూచనలు కూడా చేశారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ శ్రీశైలం ఒక పవిత్ర క్షేత్రం మాత్రమే కాకుండా, పర్యాటకంగా అత్యంత ప్రాధాన్యమున్న ప్రదేశం అన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు, పర్యాటకులకు ఉత్తమస్థాయి వసతులు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హరిత హొటల్‌ను ఇంకా అభివృద్ధి చేస్తూ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా మార్పులు తీసుకురావాలని యోచిస్తున్నామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీశైలంలో పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి, సాహస పర్యాటక కార్యక్రమాలు, స్థానికులకు ఉద్యోగావకాశాలు వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారులు, హొటల్ నిర్వాహకులు, స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో బందరు పర్యాటకం

**- అభివృద్ధి చేస్తామని మంత్రి రవీంద్ర ఉద్ఘాటన**

**- కోలాహలంగా మూడోరోజు మసూలా బీచ్ ఫెస్టివల్**



మచిలీపట్నం (చైతన్యరథం): ప్రపంచ స్థాయిలో బందరు పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి తీరంలో జరుగుతున్న మసూలా బీచ్ ఫెస్టివల్‌లో మూడోరోజు శనివారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూసిన స్వప్నానికి మసులా బీచ్ ఫెస్టివల్ ద్వారా తొలి అడుగు పడిందన్నారు. గతంలో ఎంతో ఘనంగా నిర్వహించినా.. తర్వాత నిర్వీర్యం చేశారు. రాష్ట్రం కనీ వినీ ఎరుగని స్థాయిలో మసులా ఫెస్ట్ నిర్వహించడం గర్వంగా ఉంది. పర్యాటకం కోసం రాష్ట్ర ప్రజల ఎదురుచూపు, ఆకాంక్షలకు అనుగుణంగా బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో వెయ్యి కి.మీల సముద్ర తీరాన్ని అభివృద్ధి చేస్తాం. ఇప్పటి వరకు సముద్ర పర్యాటకం కోసం గోవా, శ్రీలంక లాంటి ప్రాంతాలకు వెళ్తున్న వారికి ఏపీ తీరాన్ని ప్రత్యామ్నాయంగా మారుస్తాం. పర్యాటకానికి ఉన్న ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించి అభివృద్ధికి బాటలు వేశారు. గేట్ వే ఆఫ్ అమరావతిగా మచిలీపట్నాన్ని మారుస్తాం. పర్యాటకం, సముద్ర క్రీడలకు నిలయంగా మచిలీపట్నం వెలగబోతోంది. అమరావతిని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసి.. తద్వారా ఉపాధికి ఏపీని నిలయంగా మారుస్తాం. బాపట్ల సహా అనేక తీర ప్రాంతాల్లో అభివృద్ధికి చర్యలు చేపట్టాం. కలిసికట్టుగా ముందుకు వెళ్ళి.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. అభివృద్ధిని ఆకాంక్షించే అందరూ కలిసి వచ్చి మసులా బీచ్ ఫెస్ట్-2025 విజయవంతం చేశారు. దేశ విదేశాల నుండి కూడా ఇక్కడకు వచ్చి ఏర్పాట్లను పరిశీలించడంతో పాటుగా.. పెట్టుబడులకు ముందుకు రావడం సంతోషంగా ఉంది. అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు వెళ్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# త్యాగం, కరుణకు ప్రతిరూపం బక్రీద్

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి (చైతన్యరథం): భక్తి, త్యాగం, కరుణకు బక్రీద్ పండుగ ప్రతిరూపమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ త్యాగానికి ప్రతీక అని, త్యాగ గుణాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా, దేవుడిపై విశ్వాసాన్ని ఉంచి సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండగ మానవాళికి ఇస్తోందన్నారు. తమకు కలిగిన దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండగ తెలుపుతుందన్నారు.'ఈద్ ముబారక్' త్యాగ బుద్ధిని, నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తుందని పేర్కొన్నారు.

# కరుణ, త్యాగం బక్రీద్ సందేశం

**- ముస్లింలతో కలిసి మంత్రి డోలా ప్రత్యేక ప్రార్థనలు**



సింగరాయకొండ (చైతన్యరథం): బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని.. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు బక్రీద్ సందర్భంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ ఈద్గాలో ముస్లింలతో కలసి మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు, రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ....బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి ఏటా గుర్తు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని మంత్రి డోలా ఆకాంక్షించారు.

# రాజధాని మహిళలను కించపరిచిన వారిని అరెస్ట్ చేయాలి

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిపై సాక్షి మీడియా ద్వారా జగన్ పేటిఎం బ్యాచ్ విష ప్రచారం చేయడానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవతల రాజధాని అమరావతి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన వైసీపీ నేతలపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని మంగళగిరి రూరల్ పోలీసులకు పాతర్ల ఫిర్యాదు చేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ, ఎవరు చనిపోయినా కూటమి ప్రభుత్వానికి అంటగట్టేందుకు వైసీపీ పేటీఎం బ్యాచ్ ప్రయత్నిస్తోందని రమేష్ మండిపడ్డారు. రాజధాని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం వైసిపి నేతలకు మంచిది కాదన్నారు. మహిళలను ఎవరైనా సరే కించపరిస్తే వారు కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. అమరావతి రాజధానిపై జగన్ వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని ఆయన విమర్శించారు. ఐదేళ్ల జగన్ హయాంలో అమరావతి రైతులను పోలీసులతో కొట్టించి హింసించారని, వారిపై అక్రమ కేసులు పెట్టారని, కృష్ణాయ పాలెంకు చెందిన దళిత రైతులపై దళిత రైతులతోనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు పెట్టించి జైలుకు పంపిన జగన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా ఆయనకు సిగ్గు రాలేదన్నారు. గత ఐదేళ్లు జగన్ ఎక్కడ నుండి పరిపాలన చేశారో ఆ రాజధానినిపై విషం చిమ్మటం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా అమరావతి రాజధానిపై విషం చిమ్మటం మానుకోవాలని రమేష్ హెచ్చరించారు

**పల్లా సింహాచలం మృతికి సంతాపం**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం మృతి పట్ల ప్రతినిధి పాతర్ల రమేష్ సంతాపం వ్యక్తం చేశారు. పల్లా సింహాచలం మృతి బాధాకరమన్నారు. అల్లా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# పల్లా సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలి

***- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సుభాష్***



విశాఖపట్నం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే, పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి విచారకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి సుభాష్ శనివార పల్లా నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. పల్లా సింహాచలం మృతి తెలుగుదేశం పార్టీకు తీరనిలోటని అన్నారు. సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. సింహాచలం విశాఖ-2 ఎమ్మెల్యేగా ఎనలేని సేవలందించారని, నగర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన భౌతికంగా మనకు దూరమైనా ఆయన చేసిన సేవలు చిరకాలం ప్రజల గుండెల్లో గుర్తుండిపోతాయన్నారు. పల్లా శ్రీనివాసరావుకి, ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

# 7 రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరఫరా

- **విజయవంతంగా 72 శాతం పంపిణీ**
- **రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో గొప్ప మైలురాయి**
- **పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా 7 రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు అందించడం గర్వకారణమని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పౌర సరఫరాల విధానంలో భాగంగా జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 29,796 చౌక ధరల దుకాణాల ద్వారా 1,46,21,232 మంది రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ ప్రారంభమైందన్నారు. ఏడురోజుల వ్యవధిలో 1,05,27,767 మంది కార్డుదారులకు.. అంటే 72 శాతం మందికి రేషన్ అందజేశామని శనివారం మంత్రి నాదెండ్ల తెలిపారు. 98,77,670 మంది కార్డుదారులకు పంచదార పంపిణీ చేశాం. ఇది 67.56 శాతం అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవను అందుబాటులోకి తీసుకొచ్చామని, ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రేషన్ తీసుకునే కుటుంబాల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తున్నదన్నారు. "ఇంటింటికీ సేవ" లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, లబ్ధిదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమకు అనుకూల సమయాల్లో ఎప్పుడైనా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. రేషన్ షాపుల్లో వినియోగదారుల కోసం మరింత సౌకర్యవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని, గతంలో ఉన్న పాత రేషన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. సరఫరా వ్యవస్థలో పొరపాట్లకు తావు లేకుండా, సేవా దృక్పథంతో డీలర్లు పనిచేయాలని సూచించారు. పారదర్శకంగా, బాధ్యతతో, ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# ప్రజోపయోగ కార్యక్రమాలకు ప్రాధాన్యత

**- అఖండ గోదావరి, అటవీ అకాడమీకి త్వరలోనే శంకుస్థాపన**
**- అదేరోజు సైన్స్ మ్యూజియం ప్రారంభోత్సవం**
**- పాల్గొననున్న ఉప ముఖ్యమంత్రి పవన్, ఎంపీ పురందేశ్వరి**
**- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**
**- ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యార్థులకు, పర్యాటకులకు, అటవీ సంరక్షణకు ఉపయోగపడేలా త్వరలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరి మూడు కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖలతో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు, బహిరంగ సభా వేదిక తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ముందుగా అనుకున్న ప్రకారం జూన్ 19వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉన్నందున అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం తేదీని మరలా ప్రకటిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరి ప్రధానంగా మూడు కార్యక్రమాలను ప్రారంభించనున్నారని తెలిపారు. అందులో భాగంగా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం బొమ్మూరులోని సైన్స్ మ్యూజియం ప్రారంభిస్తారని తెలిపారు. రాజానగరం నియోజకవర్గంలో అటవీ అకాడమీకి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలన్న అంశంపై తాము చర్చించామన్నా రు. అంతేగాక ప్రజల్లోకి ఈ అంశాలను తీసుకెళ్లే అంశంపై మాట్లాడామన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఈ సందర్భంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫారెస్ట్, టూరిజం, తదితర శాఖల అధికారులతో ప్రత్యేకంగా చర్చించామన్నారు.. అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్ళే విధంగా పూర్తి స్థాయిలో చర్చలు జరిగినట్టు మంత్రి దుర్గేష్ వివరించారు.

ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మసూలా బీచ్ ఫెస్టివల్‌లో శాప్ చైర్మన్ రవినాయుడు



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నంలో ఉత్సాహభరితంగా సాగుతున్న మసులా బీచ్ ఫెస్టివల్‌ను మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు శనివారం సందర్శించారు. బీచ్ ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించిన బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, కెనాయింగ్ అండ్ కయాకింగ్, వాటర్ గేమ్స్‌ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడంతోపాటు పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను ప్రోత్సహించారు. అనంతరం వారితో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు బీచ్ రైడ్‌లో పాల్గొన్నారు.

# నిరుద్యోగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు నారా లోకేష్

- మెగా డీఎస్సీ నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేసిన బుద్ధ నాగ జగదీష్




అనకాపల్లి (చైతన్యరథం): ఎన్నికల్లో నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకంలో మెగా డీఎస్సీ ప్రకటిస్తామని, చెప్పి ఇచ్చిన మాట ప్రకారం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి ఎన్నికలు నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానికి విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్‌కే సాధ్యమైందని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధనాగ జగదీశ్వరరావు వ్యాఖ్యానించారు. శనివారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్‌కు అభినందనలు తెలియజేశారు. మెగా డీఎస్సీ పరీక్షలను విశాఖ అనకాపల్లి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని నాగ జగదీష్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ పాటిస్తామని జగన్ రెడ్డి మాటలు కోటలు దాటేయే తప్ప ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేకపోయిన అసమర్ధ ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి మిగిలారని, నాటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బదిలీలు పేరుతో 50 కోట్లు ఉపాధ్యాయులు నుండి దోచుకున్నారని, అదే కూటమి ప్రభుత్వంలో బదిలీలు పదోన్నతులు కూడా ప్రారంభించారని, 27 వేల స్కూల్ అసిస్టెంట్ బదిలీల చట్టంతో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా బదిలీలు చేయడం కూటమి ప్రభుత్వానికే దక్కిందని నాగ జగదీష్ అన్నారు. అదేవిధంగా 4000 మంది టీచర్లకు పదోన్నతులు కూడా కల్పించారని, నూరు శాతం అక్షరాక్షత సాధన లక్ష్యంగా అక్షర ఆంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమం రూపొందించడం శుభ పరిణామని నాగ జగదీష్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నూతన విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసి దీని మూలంగా ఆరు లక్షల మంది పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యారని, అటువంటి పరిస్థితి రాకుండా ఎప్పటికప్పుడు విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలలు తీసుకొని ,ప్రజాస్వామ్యబద్ధంగా సంస్కరణలను చేపట్టతున్నారని నాగ జగదీష్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 12వ తేదీన తల్లికి వందనం పథకం ద్వారా జూన్ 12వ తేదీన విద్యా సంవత్సరం ప్రారంభం రోజున ఒకటనుండి 12వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలు ఇతర పాఠశాలలో చదువుతున్న అందరికీ ఒక తల్లికి ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ వారి ఖాతాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జమ చేస్తామని చెప్పిన ప్రకారం అమలు చేస్తున్న ఘనత పారదర్శక ప్రభుత్వానికి నిదర్శనం అని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు మల్లా శివన్నారాయణ కాంగ్రేగుల ముకుంద గొంప మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వచ్చే సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి ఏర్పాట్లను పరిశీలించారు. పార్వతీపురం పట్టణంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కార కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడే కార్యక్రమాన్ని స్థానిక రాయల్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏర్పాట్లు పక్కాగా చేయాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. అనంతరం చిన బొండపల్లిలో జరిగే కార్యక్రమ ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి మాధవరెడ్డి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఏఎస్పీ అంకిత సురాన, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ తేజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పునరుద్ధరణకు చర్యలు : ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం (చైతన్యరథం) : కూటమి ఏడాది పాలనలో అద్భుతమైన విజయాలు సాధించిందని విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్ అన్నారు. టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కార్యక్రమాలు ఆరంభం కాబోతున్నాయి. ఇందులోభాగంగా ఇప్పటికే జీఎం నియమితులయ్యారు. విశాఖ ఉక్కు పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకుంటున్నాము. ఏయూలో సంస్కరణలు తీసుకొచ్చాము" అని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సౌత్ కోస్ట్ రైల్వేజోన్‌కి జీఎంని నియమించిందని విశాఖపట్నం ఎంపీ భరత్ వెల్లడించారు. విశాఖ రైల్వేస్టేషన్ అప్‌గ్రేడేషన్ జరుగుతుందని.. సుమారుగా రూ.500 కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. రైల్వే జోన్ పనులు వేగవంతంగా చేస్తున్నామని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో మార్పులు చేస్తున్నామని తెలిపారు. కచ్చితంగా మార్పులు ఉంటాయని వివరించారు. స్టీల్ ప్లాంట్, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించింది వాస్తవమేనని.. అవసరమైన మేరకు కార్మికులను విధుల్లో ఉంచి మిగతా వారిని తొలగిస్తున్నారని వెల్లడించారు. మళ్లీ బ్లాస్ట్, ఫర్నిస్ త్రీ, ప్రారంభిస్తారని.. అవసరమైతే ఆ సమయంలో కొంతమందిని విధుల్లోకి తీసుకునే అవకాశం ఉందని విశాఖపట్నం ఎంపీ భరత్ తెలిపారు. మంచి సామర్థ్యం ఉన్న కార్మికులను కూడా తొలగించే అవకాశం ఉందని.. ఈ విషయాన్ని మరోసారి పరిశీలించాలని యాజమాన్యం ఇప్పటికే చెప్పిందని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ని లాభాల బాటలోకి తీసుకువచ్చేందుకు కార్మికులు, యాజమాన్యం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని విశాఖపట్నం ఎంపీ భరత్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ చిరంజీవిరావు, పార్టీ అధ్యక్షులు గండి బాజ్జీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): చంద్రబాబు రైతుల సంక్షేమానికి పెద్దపేట వేస్తున్నారని, సకాలంలోనే రైతులకు రాయితీ విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం గజపతినగరం నియోజకవర్గంలో రైతులకు రాయితీ విత్తనాలు, కిసాన్ డ్రోన్లను పంపిణీ చేశారు. ఎంపీ మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువుల కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని, రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తామన్నారు. ఓ రైతు బిడ్డగా వ్యవసాయదారుల కష్టాలు తనకు తెలుసన్నారు. గతంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనేక పాలసీలను అమలు చేశామన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తుందన్నారు. ఎటువంటి సమస్యలున్నా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి వీటి రామారావు, కూటమి నాయకులు పడాల అరుణ, ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం యోగాను అలవర్చుకోవాలి

పూసపాటిరేగ (చైతన్యరథం): శారీరక, మానసిక ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగా అలవర్చుకోవాలని కలెక్టరు డా.బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. పర్యాటక ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతపల్లి సముద్రతీరంలో యోగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు, శారీరక ఆరోగ్యానికి యోగా ఒక దివ్య ఔషధమని పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా నుంచి 8 లక్షల మందిని భాగస్వాములు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు పర్యాటక ప్రదేశాల్లో ప్రదర్శనలు జరిగాయని తాటిపూడి, రామతీర్థంలో త్వరలో యోగా ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. సైకత శిల్పి హరికృష్ణ రూపొందించిన యోగాంధ్ర శిల్పం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కల్యాణ్ చక్రవర్తి, పర్యాటకాధికారి కుమారస్వామి జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# 5వేల మందితో కాకినాడలో ఉపాధ్యాయులతో యోగాంధ్ర



కాకినాడ (చైతన్యరథం): జూన్ 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కాకినాడలో 5000 మంది ఉపాధ్యాయులతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి టైటాన్ షోరూం వరకు, పాత బస్టాండ్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్, సినిమా రోడ్డులో గల సూర్య కళామందిర్ వంటి ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కలెక్టర్ శాన్మోహన్ సగిలి, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, జెసి రాహుల్ మీనా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో ప్లాస్టిక్ గ్రాన్యూల్ పరిశ్రమ ప్రారంభం



విజయనగరం (చైతన్యరథం): కొత్త పరిశ్రమలు పెట్టడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కలెక్టర్ డా. బీఆర్ అంబేద్కర్ అన్నారు. శనివారం బొబ్బిలి గ్రోత్ సెంటర్లో 'సుధీర్ పాలిమర్స్' పరిశ్రమను ఆయన ప్రారంభించారు. ఉత్తరాంధ్రలో కొత్త తరహాలో పీఎంఈజీపీ పథకం ద్వారా ప్లాస్టిక్ గ్రాన్యూల్ పరిశ్రమలను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 2024-25లో ఉత్తరాంధ్రలో ఇదే మొదటి పరిశ్రమ అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే జిల్లా అధికారులు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు.

## మహిళల్ని అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం

● గన్నవరం పోలీస్ స్టేషన్లో సాక్షి విలేఖరి కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజులపై ఫిర్యాదు

● ఆందోళన వ్యక్తం చేస్తూ సాక్షి దినపత్రిక ప్రతులను దగ్ధం చేసిన నియోజకవర్గ ఎన్డీఏ కూటమి మహిళా నేతలు

●సాక్షి మీడియా యాజమాన్యం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్



గన్నవరం (చైతన్యరథం): గత శుక్రవారం సాక్షి టీవీ నందు లైవ్ డిబేట్లో కొమ్మినేని శ్రీనివాసరావు మరియు కృష్ణంరాజు అనే వ్యక్తులు అమరావతి ప్రాంత మహిళలను వేశ్యలుగా మరియు సెక్స్ వర్కర్లుగా పేర్కొంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ శనివారం సాయంత్రం గన్నవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి మహిళా నాయకులు స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి పరిరక్షణ సమితి నాయకురాలు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష మాట్లాడుతూ... సాక్షి అనే బోగస్ ఛానల్లో కొమ్మినేని శ్రీనివాస్, జర్నలిస్ట్ కృష్ణంరాజు అనే వ్యక్తులు అమరావతి మహిళలపై అత్యంత జుగుప్సాకరంగా లైవ్ డిబేట్లో మాట్లాడారని, గత వైసీపీ ప్రభుత్వ పాలనలో కూడా అమరావతి రాజధానిని నాశనం చేసేందుకు ఎన్నో రకాలుగా అబాండాలు మోపారని, కానీ ప్రజలు వాటిని నమ్మకుండా వైసిపికి బుద్ధి చెప్పారని తెలిపారు. ఘోరంగా ఓటమి చెందిన వైసిపి పార్టీకి ఇంకా బుద్ధి రాలేదని అహంకారం తగ్గలేదని దానికి నిదర్శనమే ఈరోజు సాక్షి టీవీలోని డిబేట్లో అమరావతి మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలని అన్నారు. వేశ్యల రాజధాని అమరావతి అయితే సాక్షి మీడియాకు అధిపతిగా ఉన్న భారతీ రెడ్డి నివాసం ఉంటుంది కూడా అమరావతి ప్రాంతంలోని తాడేపల్లిలోనే అని తెలిపారు. అమరావతి నగర పరిధిలో 60 శాతం దళితులు ఉండే ప్రాంతమని, సాక్షి మీడియాలో వేశ్య రాజధాని అని పోలుస్తున్నది ఈ ప్రాంతంలో నివసిస్తున్న దళిత మహిళలననే అని, దళితుల పట్ల వారికి ఉన్న అభిప్రాయం అలాంటిదని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి రాజధాని మహిళలు సగర్వంగా తలెత్తుకుని తిరుగుతున్నామని, కానీ ఇంకా కాలకేయుల లాంటి సాక్షి మీడియా ప్రతినిధులు తమను వెంటాడుతూనే ఉన్నారని ఇది తట్టుకోవడం అమరావతి ప్రాంత మహిళలకు చాలా కష్టంగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కొమ్మినేని శ్రీనివాస్ కృష్ణంరాజులు అమరావతిలో ఏసియావృత్తులు సాగిస్తున్నారని రిహాబిలిటేషన్ సెంటర్లు ఉన్నాయని వ్యాఖ్యానించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారి ఇంటిలో సైతం మహిళలు ఉంటారని వారు కూడా ఇలాగే సంపాదించి మీకు ఇస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. ఆత్మగౌరవం చచ్చిపోయే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ టిడిపి కార్యకర్తలుగా క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నామని కానీ పదేపదే రెచ్చగొట్టే విధంగా మీడియాలో అవమానించడం సరికాదని అన్నారు. వారితో ఇలా మాట్లాడించడం పట్ల కుట్ర దాగి ఉందని అమరావతి మహిళలకు భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. వెంటనే సాక్షి మీడియా స్పందించి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలందరూ కూడా ఇలాంటి వ్యాఖ్యలను ఖండించి, అపర కాళీల్లాగా వారికి సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.

## 7 రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరఫరా... 72% పంపిణీ

●రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో గొప్ప మైలురాయి... రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా 7 రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు అందించడం గర్వకారణమని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పౌర సరఫరా విధానంలో భాగంగా జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 29,796 చౌక ధరల దుకాణాల ద్వారా 1,46,21,232 మంది రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ ప్రారంభమైంది. ఈ ఏడురోజుల వ్యవధిలో 1,05,27,767 మంది కార్డుదారులకు రేషన్ అందజేయడం జరిగింది. అంటే 72 శాతం మందికి రేషన్ సరుకులు అందజేశామన్నారు. అదేవిధంగా 98,77,670 మంది కార్డుదారులకు పంచదార పంపిణీ చేశారు. ఇది శాతం 67.56% అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవను అందుబాటులోకి తీసుకొచ్చామని, ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్టు వెల్లడించారు. రేషన్ తీసుకునే కుటుంబాల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తున్నదన్నారు. "ఇంటింటికీ సేవ" లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, లబ్ధిదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమకు అనుకూల సమయాల్లో రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. రేషన్ షాపుల్లో వినియోగదారుల కోసం మరింత సౌకర్యవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని, గతంలో ఉన్న పాత రేషన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. సరఫరా వ్యవస్థలో పొరపాట్లకు తావు లేకుండా, సేవా దృక్పథంతో డీలర్లు పనిచేయాలని సూచించారు. పారదర్శకంగా, బాధ్యతతో, ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు.

## మహిళలను అవమానిస్తే పుట్టగతులుండవ్ : పీతల సుజాత



అమరావతి (చైతన్యరథం): అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్లో జర్నలిస్ట్ కృష్ణంరాజు నోరుపారేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీమంత్రి, రాష్ట్ర మహిళా సహకార సంస్థ చైర్పర్సన్ పీతల సుజాత వ్యాఖ్యానించారు. మహిళలను అవమానిస్తే పుట్టగతులుండవ్ అనే సంగతి తెలుసుకోవాలన్నారు. ఈ మేరకు శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగన్‌కు తొలినుంచీ మహిళలంటే చిన్నచూపేనని కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లినే గౌరవించని వ్యక్తి, వారి సంతోషాన్ని జీర్ణించుకోలేని వ్యక్తి ఇతర మహిళల్ని గౌరవిస్తాడు అనుకోవడం దురాశే అవుతుందన్నారు. అవినీతి సొమ్ముతో పెట్టిన సొంత మీడియా చేతిలో ఉందికదా అని జగన్ ఇష్టమొచ్చినట్టు ప్రవర్తిస్తాను.. గిట్టని వారిని తూలనాడతాను అంటే సహించేది లేదన్నారు. రాజధాని మహిళల్ని కించపరిచిన సాక్షి ఛానల్‌కు, ఆ టీవీ సిబ్బందికి.. దాని సృష్టికర్త జగన్‌కు రాష్ట్ర మహిళలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మరోసారి ఏ మహిళ గురించి అయినా చులకనగా మాట్లాడాలంటే భయపడేలా చేయాలన్నారు. అమరావతి అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ అండ్ కో ఒక పథకం ప్రకారం విషప్రచారం చేస్తున్నారని, రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడినందుకే 151 సీట్ల నుంచి 11 సీట్లకు ప్రజలు దించేశారని అయినా వైసీపీ సైకోల్లో ఏమాత్రం మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. అమరావతి రాజధానిని వేశ్యల రాజధాని అంటూ తులనాడిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అర్థంపర్థం లేని చర్చలు పెట్టినందుకు సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుపై.. అటువంటి వ్యాఖ్యలు ప్రసారం చేసినందుకు సాక్షి యాజమాన్యంపై చట్టపరంగా కేసు నమోదు చేయాలని పీతల సుజాత డిమాండ్ చేశారు.

## నగరంలో 1000 చెట్లు నాటి పెంచుతాం

●గ్రీన్ రాజమండ్రి... ఆరోగ్య రాజమండ్రి మా బాధ్యత

●నాటిన చెట్లను ఒకరు దత్తత తీసుకుని పెంచుతారు

●దేవీచౌక్ నుంచి పేపరు మిల్లులకు వెళ్ళే రోడ్డులో చెట్లు నాటిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గ్రీన్ రాజమండ్రి ఆరోగ్య రాజమండ్రి సాధించేందుకు రాజమండ్రి నగరంలో మొక్కలు కాకుండా ఏకంగా 1000 చెట్లు దశల వారీగా నాటుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. గ్రీన్ రాజమండ్రి – ఆరోగ్య రాజమండ్రి కార్యక్రమంలో భాగంగా శనివారం దేవీచౌక్ నుంచి పేపరు మిల్లుకు వెళ్ళే ప్రధాన రహదారిలో ఆయన చెట్లు నాటే కార్యక్రమానికి జనసేన పార్టీ రాజమండ్రి అధ్యక్షులు వై.శ్రీను తదితరులతో కలిసి మాటూరి సిద్ధు సారధ్యంలో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఎన్ని చెట్లు నాటుదామని అడిగితే 11 నాటుదామని తమ నాయకులు చెప్పారని, ఎందుకంటే తమ వాళ్ళు 11 సంఖ్యను మర్చిపోలేకపోతున్నారని చలోక్తిగా అన్నారు. ప్రారంభ కార్యక్రమంలో 11 చెట్లు నాటుతున్నామని, ఒక్కో చెట్టును ఒకరు దత్తత తీసుకుని పెంచుతారని చెప్పారు. తనను భారీ మెజారిటీతో గెలిపించిన నగర ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. ఖర్చు కోసం చూడకుండా ఏకంగా చెట్లు నాటుతున్నామని, ఇది పదిమంది ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. అందరూ కలిసికట్టుగా ఎలాంటి స్వార్థం లేకుండా ఈ పని చేస్తున్నామని ఆయన తెలిపారు. దేవీచౌక్‌లో రోజూ పనుల కోసం వచ్చే వందలాదిమంది కార్మికులకు నీడ కరువైందని, వారందరు ఈ చెట్ల నీడన సేదతీరవచ్చని ఆయన అన్నారు. సంవత్సరంలో ఈ చెట్లు చాలా పెద్దది అవుతుందని దానిని చూస్తే సంతోషం కలుగుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. ఈ చెట్లువల్ల రాజమండ్రి నగరంలో ఒక సెల్సియస్ డిగ్రీ ఉష్ణోగ్రత తగ్గినా చాలని, రాజమండ్రిలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెట్లు పెంచడంవల్ల ఉష్ణోగ్రతలు తగ్గాయట, ఆయనను ఆదర్శంగా తీసుకుని మనం కూడా చెట్లు నాటుదామని మిగతా వారు అనుకుంటే సంతోషమని ఆయన అన్నారు. జన సంచారం ఎక్కువగా ఉండే ఇలాంటి ప్రాంతాల్లో చెట్లు ఉంటే స్వచ్ఛమైన ఆక్సిజన్ కూడా అందుతుందని ఆయన చెప్పారు. భవిష్యత్తు తరాలవారికి ఈ చెట్లు ఉపయోగపడే విధంగా నాటుతున్నామని, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. మొక్కలు నాటి పెంచడం వల్ల పచ్చదనం, ఆరోగ్యం పెరుగుతాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. కూటమి ప్రభుత్వం బాధ్యతగా పని చేస్తుందని ఆయన అన్నారు. గ్రీన్ రాజమండ్రి – ఆరోగ్య రాజమండ్రి కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తున్నామని హోటళ్ళలో అన్నీ క్వాలిటీతో ఉన్నవి వాడుతున్నారా లేదా అని తనిఖీ చేస్తున్నామని ఆయన చెప్పారు. మనం మంచి సంకల్పంతో ఒకడుగు ముందుకు వేస్తే ప్రకృతి, భగవంతుడు మనకు సహకరిస్తారని ఆయన అన్నారు. కూటమి నాయకులంతా ప్రజలకు మంచి చేసే పనులు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, మజ్జి రాంబాబు, రెడ్డి మాణేశ్వరరావు, బుడ్డిగ రాధా, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట సంజీవని



చింతలపూడి (చైతన్యరథం): నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆదేశాలతో శనివారం శ్రీనివాసపురంలో రామలక్ష్మి అనే మహిళకు రూ.76,500 చెక్కును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మరియు మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు సంజీవనిగా పనిచేస్తుందన్నారు. అనేకమందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రాణాలు నిలబడుతుందని శేషు తెలిపారు. చెక్కు పంపిణీ చేసిన వారిలో మండల రైతు అధ్యక్షుడు ఎల్కే ప్రసాదరావు, గ్రామ కార్యదర్శి తడికెల దావీదు, మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తాళ్లూరు వెంకటేశ్వరరావు, కొటారు ప్రసాద్, వీరమల్ల దేవి వరప్రసాద్, కనికొళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జగన్‌రెడ్డి తీరు అత్యంత నీచం

●జగన్, భారతిరెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

●సాక్షి ప్రసారాలను తక్షణమే నిలిపివేయాలి

●పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ డిమాండ్



పొన్నూరు(చైతన్యరథం): మహిళలను కించపరుస్తూ అవమానించడం, వారి ఆత్మాభిమానం మీద దాడి చేయటం, అమరావతి మీద విషప్రచారం జగన్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనమన్నారు. కన్నతల్లి, తోబుట్టువు, మహిళలను అవమానించిన వాళ్లందరూ కాలగర్భంలో కలిసిపోయారనే విషయాన్ని మరిచి సైకోలా వ్యవహరిస్తున్న తీరు అత్యంత నీచమని ధ్వజమెత్తారు. కృష్ణంరాజు లాంటి పైశాచిక శక్తులను పోషించడం, కొమ్మినేని లాంటి నీచ జీతగాళ్లను పోషించడం, అమరావతిపై విషం కక్కించడం సాక్షికి పరిపాటిగా మారిందన్నారు. ఆ ఛానల్ ప్రసారాలను నిలిపి వేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ సంఘాలు కొమ్మినేని వంటి వ్యక్తులను ఆయా సంఘాల నుంచి బహిష్కరించి సమాజంలో జర్నలిస్టుల నైతిక బాధ్యతను చాటా లని విజ్ఞప్తి చేశారు. అమరావతి, మహిళలు, మతాలు, దేవాలయాలు, దేవతలు మీద అదుపుతప్పి మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా విషం కక్కినా అటువంటి వారి మీద పోలీసు శాఖ, న్యాయశాఖలు కఠినంగా వ్యవహరించాలని కోరారు. వీడియో టెలికాస్ట్ చేసిన సాక్షి యాజమాన్యం తక్షణమే ఆ ప్రసారాన్ని రద్దు చేసి భేషరతుగా మహిళలకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంట్లో మహిళలను అవమానించిన జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పినా ఇంకా వారిలో బుద్ధి రాలేదన్నారు.

# ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

●ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలు

●సేవా దృక్పథంతో వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచన



గుడివాడ (చైతన్యరథం): ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరుగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన విభాగాలకు వెళ్లిన ఎమ్మెల్యే రికార్డులను తనిఖీ చేసి, ఓపి, మందుల పంపిణీ విభాగాల్లో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. వేగవంతంగా టోకెన్ల జారీ, మందుల పంపిణీ ప్రక్రియ జరగాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో వైద్యులు అందిస్తున్న చికిత్సలు పరిశీలించి, చికిత్సలు పొందుతున్న రోగులు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, చికిత్సలు ఎలా అందిస్తున్నారో వారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ల్యాబ్‌లో ఉన్న వసతులు, అందుబాటులో ఉన్న సాంకేతిక యంత్రాల పనితీరును పరిశీలించి... సరిపడ టెక్నీషియన్లు లేకపోవడానికి గుర్తించారు. సమస్యను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని, అన్ని అందుబాటులో ఉన్న సిబ్బంది కొరతతో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో లేకపోతే ఊరుకునేది లేదని వైద్య అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. టెక్నీషియన్లు మరియు ఇతర సిబ్బంది కొరత వివరాలను లిఖితపూర్వకంగా తన దృష్టికి తీసుకువస్తే ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానన్నారు. అటెండెన్స్ రిజిస్టర్లో కొందరు ఉద్యోగుల పేర్ల ముందు ఖాళీలు ఉండడాన్నీ గుర్తించిన ఎమ్మెల్యే రాము అధికారులను ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పకపోవడంతో రిజిస్టర్లో ఖాళీగా ఉన్న తేదీలను మార్కింగ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తున్నామన్నారు. అత్యాధునిక యంత్ర పరిజ్ఞానం గుడివాడ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని, టెక్నీషియన్ల కొరతతో ప్రజలకు అనేక సేవలు అందడం లేదన్నారు. ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా ఆస్పత్రిలోని వైద్యులు, ఇతర ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఆస్పత్రిలో సమస్యలు తలెత్తితే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులకు ఎమ్మెల్యే రాము తెలిపారు. తనిఖీల ప్రక్రియలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్, సభ్యులు దేవేంద్రుడు, నాగరాజు, సిఎస్ఆర్ఎంఓ కృష్ణ దొర పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 80 శాతం హామీల అమలు

●ఎనుగుపాలెంలో ఇంటింటికీ కుళాయి పనులకు శంకుస్థాపన చేసిన జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 80శాతం హామీలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. సూపర్ సిక్స్ సహా ఇచ్చిన ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్రం నిధులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు ఎగ్గొట్టి, ఎన్నో పథకాల్ని ఆపేసిన వైకాపా ప్రభుత్వానికి, ఏడాదిలోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారన్నారు. వినుకొండ మండలం ఏనుగుపాలెంలో జల్‌జీవన్ మిషన్ కింద రూ.71 లక్షల వ్యయంతో తాగునీటి ట్యాంక్, ఇంటింటికీ కుళాయి పథకానికి శనివారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావుతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన 60 వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించనున్న తాగునీటి ట్యాంక్ ద్వారా గ్రామంలో 450 ఇళ్లకు రక్షిత మంచినీరు సరఫరా చేయనున్నామన్నారు. మరో 350 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు రూ.25 లక్షలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరానని, ఆ నిధులు సమకూర్చే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఐదేళ్లుగా ఇదే జల్‌జీవన్ మిషన్ పనులు వైకాపా ఎందుకు చేయలేక పోయిందో చెప్పాలని ప్రశ్నించారు. ఇచ్చిన హామీల్లో కనీసం 10 శాతం కూడా నిలబెట్టుకోలేని అసమర్థ పాలన జగన్ దని ఎద్దేవా చేశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.3 వేల పింఛన్‌ను 4 వేలు చేశామ ని, 65 లక్షలమందికి ఏటా రూ.31 వేల కోట్లు వ్యయంతో లబ్ది చేకూర్చుతున్నామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,437 పోస్టులు, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభిస్తామని, మరికొన్ని రోజుల్లోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలు చేయబోతున్నామని తెలిపారు. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, పాడి రైతుల కోసం రూ.2 లక్షల వ్యయంతో షెడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీపడకుండా త్వరితగతిన జల్‌జీవన్ మిషన్ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రోడ్లపై గుంతలను కూడా పూడ్చలేదని, పిల్లలు చదువుకోవడానికి వెళ్లేందుకు బస్సులు రాని పరిస్థితి కూడా చూశామని, కూటమి ప్రభుత్వం రాగానే అంతటి గుంతలను కూడా పూడ్చిందని, రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కిలోమీటర్ల మేర గుంతలను పూడ్చామని తెలిపారు. భవిష్యత్తులో ఏనుగుపాలెం రహదారిని రెండు లైన్లుగా విస్తరిస్తామని చెప్పారు.

# స్త్రీలను గౌరవించే రాష్ట్రంలో మహిళా ద్వేషి జగన్‌కు స్థానం లేదు

●జగన్ తక్షణమే సాక్షి టీవీ ఘటనపై రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

●తన అవినీతి ఛానల్‌లో పనిచేసే బుద్ధిహీనులు చేసిన వ్యాఖ్యలకు జగనే బాధ్యుడు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): "జగన్‌కు తొలినుంచీ మహిళలంటే చిన్నచూపే. కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లినే గౌరవించని వ్యక్తి, వారి సంతోషాన్ని జీర్ణించుకోలేని వ్యక్తి ఇతర మహిళల్ని గౌరవిస్తాడు అనుకోవడం దురాశే" అవుతుందని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. ఈ మేరకు శనివారం పత్రికా పక్రటన విడుదల చేశారు. "అవినీతి సొమ్ముతో పెట్టిన సొంత మీడియా చేతిలో ఉందికదా అని జగన్ ఇష్టమొచ్చినట్టు ప్రవర్తిస్తాను.. గిట్టని వారిని తూలనాడతాను అంటే సహించేది లేదు. రాజధాని మహిళల్ని కించపరిచిన సాక్షి ఛానల్ కు, ఆ టీవీ సిబ్బందికి.. దాని సృష్టికర్త జగన్ కు రాష్ట్ర మహిళలు తగిన బుద్ధి చెప్పాలి. మరోమారు ఏ మహిళ గురించి అయినా చులకనగా మాట్లాడాలంటే భయపడేలా శాస్తి చేయాలి. సృష్టికి మూలమైన స్త్రీమూర్తుల్ని గౌరవించలేని వారు అసలు మనుషులే కారు. నిత్యం స్త్రీలను పూజించి, గౌరవించే భరతమాత ముద్దబిడ్డల మధ్యన, ముఖ్యంగా రాష్ట్రంలో జగన్ లాంటి మహిళా ద్వేషికి స్థానం లేదు. తన అవినీతి ఛానల్ లో పనిచేసే బుద్ధి హీనులు రాజధాని మహిళలపై చేసిన సంస్కార హీన వ్యాఖ్యలకు ముమ్మాటికీ జగన్మోహన్ రెడ్డే బాధ్యుడు. సాక్షి ఛానల్, పత్రిక సృష్టికర్తగా జరిగిన తప్పుకు నైతిక బాధ్యత వహిస్తూ జగన్ తక్షణమే రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి, రాజధాని మహిళల్ని బేషరతుగా క్షమాపణలు వేడుకోవాలి. విలువులకు తిలోదకాలిచ్చి వ్యక్తిగత ప్రయోజనాలే ధ్యేయంగా వ్యవహరిస్తోన్న జగన్ అవినీతి మీడియాపై కఠిన చర్యలు చేపట్టాలి. సాక్షి ఛానల్.. పత్రిక పుట్టుక నుంచి తగిన విచారణ జరిపి, పత్రికా స్వేచ్ఛ ముసుగులో అడ్డగోలుగా చేస్తున్న దుష్ప్రచారంపై లోతుగా విశ్లేషించాల్సిన బాధ్యత ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేంద్రప్రభుత్వంపైనే ఉంది" అని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# అమరావతి రాజధాని పట్ల ఇదేమి కుసంస్కారం జగన్ : మన్నవ మోహనకృష్ణ

●ఐదుకోట్ల ఆంధ్రుల రాజధానిని వేశ్యలతో పోల్చడమా?

●ఇదే రాజధానిలో మీ భార్య, మీ ఇంటి ఆడబిడ్డలు నివసించడం లేదా?



గుంటూరు (చైతన్యరథం): ఐదుకోట్ల ఆంధ్రుల రాజధానిని వేశ్యలతో పోల్చడం దుర్మార్గమని, అదే రాజధానిలో నివసిస్తున్న జగన్ ఇంటి మహిళలు కూడా ఇదే కోవలోకి వస్తారనే కనీస ఇంగిత జ్ఞానం లేకుండా చేసిన దారుణమైన వ్యాఖ్యలను ఇంతవరకు ఖండించకపోవడం నీచమైన చర్య అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. ఈ మేరకు శనివారం మన్నవ మోహనకృష్ణ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైసీపీ నాయకుడు జగన్‌రెడ్డి మొదటి నుంచి రాజధాని అమరావతిపై హేయభావంతో రగిలిపోతున్నాడని, ఐదేళ్లపాటు రైతుల త్యాగాలను హేళన చేయడమే కాకుండా మహిళా రైతులపట్ల కర్కశంగా వ్యవహరించారని... ఇప్పుడు మరోసారి తన పేటీఎం బ్యాచ్‌తో ఉచ్చనీచాలు మరిచి బురదచల్లించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజధానిపై జగన్, అతని పేటీఎం బ్యాచ్‌ది పైశాచికానందం పొందుతున్నారని, తలాతోకా లేని వ్యాఖ్యలతో రాజధాని మహిళల్ని కించపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు వైసీపీ నాయకులు ఎక్కడుండి పరిపాలన చేశారు? వైసీపీ అధినేత జగన్ ఇల్లు ఎక్కుడుంది? మీరు ఎక్కడున్నారు? ఇంకెంత కాలం అమరావతిపై విషప్రచారం చేస్తారు? అని మోహనకృష్ణ నిలదీశారు. అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ కండకావరంతో, మదమెక్కిన ఆంబోతులా నోటికొచ్చినట్లు మాట్లాడిన పేటీఎం జర్నలిస్ట్ కృష్ణంరాజుపై, ఇటువంటి చర్చ పెట్టినందుకు కొమ్మినేని శ్రీనివాసరావుపై.. అటువంటి వ్యాఖ్యలు ప్రసారం చేసినందుకు సాక్షి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తల్లిని, చెల్లిని మోసం చేసినందుకే 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారని, ఇకపై అమరావతి - ఆడవారి జోలికొస్తే పురుగులు పడిపోవడం ఖాయమని మోహనకృష్ణ హెచ్చరించారు.

# భక్తులతో కిటకిటలాడుతున్న తిరుమల కొండలు



తిరుపతి (చైతన్యరథం): కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమలలో నిరంతరం భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. ఇక వారాంతాలు, సెలవుల్లో అయితే ఆ సంఖ్య మరింత పెరుగుతుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తిరుమలకు వస్తుంటారు. ఇప్పుడు మరో వారంలో స్కూళ్లకు సెలవులు ముగియనున్నాయి. దీంతో చాలా మంది శ్రీనివాసున్ని దర్శించుకునేందుకు తిరుమల బాటపట్టారు. దీంతో తిరుమల కొండపై భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగిపోయింది. శ్రీవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. వారాంతపు సెలవు, స్కూళ్ల రీఓపెన్ ఉండటంతో భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. దీంతో అలిపిరి టోల్ గేట్ వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. తమ పిల్లలు చదువుల్లో ఉత్తీర్ణత సాధించాలని, తిరుమల కొండకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని భక్తులు మొక్కుకుంటారు. దీంతో ఆ మొక్కులు తీర్చుకునేందుకు సెలవులు కూడా కలిసి రావడంతో పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. ట్యాక్సీలు, తమ తమ సొంత వాహనాల్లో భక్తులు శ్రీవారి కొండకు రావడంతో అలిపిరి వద్ద తీవ్రమైన రద్దీ ఏర్పడింది. ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు టీటీడీ ఉన్నతాధికారులు అలిపిరి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినప్పటికీ రద్దీ మాత్రం విపరీతంగా ఉంది. అటు తిరుమలలో భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

# సాక్షి పత్రిక, టీవీ రోత మాటలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం



విజయవాడ (చైతన్యరథం): రూరల్ మండలం గొల్లపూడి వన్ సెంటర్ అవినీతి సొమ్ముతో పుట్టిన సాక్షి టీవీ సాక్షి పేపర్ రోత మాటలు రోత ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సాక్షి పత్రిక మరియు సాక్షి టీవీ ఛానల్‌కు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. దేవతల రాజధాని అమరావతి అభివృద్ధిని చెందుతుందని అక్కస్సుతో మరల విషం చిమ్మే కార్యక్రమంలో భాగంగా వైసీపీలో ముసుగులో కొందరు జర్నలిస్టుల అవతారంలో అమరావతిపై అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడటం జరుగుతుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో విజయవాడ మార్కెట్ చైర్మన్ నర్రా వాసు, గ్రామ పార్టీ అధ్యక్షులు నూతలపాటి వెంకటేశ్వరరావు (నారద), బర్రా తిరుపతిరావు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సాక్షి మీడియా చేస్తున్న రోత మాటలపై తీవ్రంగా స్పందించిన వారు, ప్రజలను మోసం చేసే ప్రయత్నాలను బహిరంగంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని సూచించారు.

# మహిళా లోకానికి వై.ఎస్.భారతిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి



● ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళల డిమాండ్

విజయవాడ (చైతన్యరథం): అమరావతి వేశ్యల రాజధాని అయితే తాడేపల్లి ప్యాలెస్‌లో నివాసం ఉంటున్న జగన్‌రెడ్డి భార్య భారతిరెడ్డి ఏమవుతారు? అమరావతి రాజధానిపై విషం చిమ్మేందుకు బ్లూ మీడియాలో రాజధాని మహిళలను అవమాపరిచే విధంగా ప్రసారం చేయటం దారుణమని ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మహిళగా భారతీరెడ్డి తక్షణం స్పందించి ఈ వ్యాఖ్యలను ఖండించటంతో పాటు బ్లూ మీడియా అధినేతగా బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ ఎన్టీఆర్ జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి డిమాండ్ చేశారు. అమరావతి రైతులు తరతరాలుగా వాళ్లకి వారసత్వంగా వచ్చిన పొలాలను, స్థలాలను రాజధాని నిర్మాణం కోసం ఇవ్వటం జరిగిందన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో మూడు రాజధానులు వద్దు అమరావతి రాజధానిగా వుండాలన్నందుకు అమరావతి మహిళలపై లాఠీలతో కొట్టించి, అవమానపరిచే విధంగా దూషించి కన్నీళ్లు పెట్టించాడన్నారు. అధికారంలో కోల్పోయి ప్రతిపక్ష హోదా కూడా దక్కని జగన్ అక్కసుతో.. ద్వేషంతో తన బ్లూ మీడియాతో కలిసి అమరావతి రాజధానిపై విషం చిమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. చివరికి అమరావతి వేశ్యల రాజధాని అంటూ బ్లూ మీడియాలో తన ఎనలిస్ట్‌లతో వ్యాఖ్యలు చేయించే స్థాయికి జగన్ దిగజారిపోడన్నారు. రాజధాని మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై సుమోటాగా కేసు నమోదు చేయాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు మహిళలను కించపరిచే విధంగా కృష్ణంరాజు మాట్లాడుతుంటే వారించకపోవటం విచారకరమన్నారు. మహిళలను కించపరిచే ఆ వ్యాఖ్యలను బ్లూ మీడియా నిలిపివేయకుండా ప్రసారం చేయటం మరింత దారుణమంటూ మండిపడ్డారు.

# మహిళలను కించపరుస్తున్న వైసీపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

●జగన్‌రెడ్డి, భారతీరెడ్డి మహిళలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి : డిమాండ్ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి మహిళను తీవ్రంగా కించపరిచేలా మాట్లాడుతున్న వైసీపీ నేతలు, ఆ పార్టీ, వారి ఛానల్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు తమకు ఓటు వేయలేదని అక్కసు వైసీపీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తోందని, రాష్ట్రంలో వైసీపీ నేతలు మృగాల మాదిరిగా మారిపోయి ఇష్టానుసారం ప్రవర్తించటం వారి బరితెగింపుకు నిదర్శనం అని వారికి త్వరలోనే ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదనీ హెచ్చరించారు. మహిళల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం మీ దిగజారుడుతనానికి పరాకాష్ట అని, మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని మా ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్న కూడా వైసీపీ నేతలు నోరు పారేసుకుంటున్నారని, మహిళలను కించపరిచేలా ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. అసలు జగన్ రెడ్డి, భారతీరెడ్డిలు తమ అధికార కాంక్ష కోసం తల్లి విజయమ్మ, సోదరి షర్మిలను తీవ్రంగా వాడుకొని, ఇంటి నుండి తరిమి వేయటం చూస్తే వారికి మహిళల పట్ల ఏ మాత్రం గౌరవం ఉందో అర్థం అవుతుందనీ, అధికారంలో ఉన్నప్పుడు అమరావతి మహిళలను కొట్టించటం, తీవ్ర అసభ్య పదజాలంతో దూషించటం మర్చిపోకముందే, అధికారం కోల్పోయిన కూడా మహిళలను ఇంత అసభ్య పదజాలంతో దూషించటం, ఇటువంటి వారిని పెట్టీ డిబెట్లు పెట్టిన సాక్షి యాజమాన్యం వై.యస్ భారతీ వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలని, దూషించిన కృష్ణంరాజును మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి వెంటనే శిక్షించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు.

# డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు

● విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



ఒంగోలు(చైతన్యరథం): టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు శనివారం నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఎంఎస్ ఫంక్షన్ హాలులో డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ ద్వారా స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన 100 విద్యార్థులకు స్కాలర్‌షిప్ సర్టిఫికెట్లు, స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. కబాడీపాలెంలో నూతలపాటి కోటేశ్వరరావు కుమార్తె వివాహ రిసెప్షన్ కార్య క్రమంలో పాల్గొన్నారు. అనంతరం 10వ డివిజన్‌లోని డ్రీమ్స్ స్కూల్‌లో చేతరాసి సుబ్ర హ్మణ్యం గృహప్రవేశం, 37వ డివిజన్‌లో బెజవాడ సురేష్ గృహప్రవేశం, ఒంగోలు మండలం వలేటివారిపాలెంలో కట్టా పేరయ్య గృహప్రవేశం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# సంక్షేమమే తెలుగుదేశం పార్టీ అజెండా

● మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

● 22 మందికి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



మార్కాపురం(చైతన్యరథం): సంక్షేమ పథకాలు పేదల దరిచేర్చడమే తెలుగుదేశం పార్టీ అజెండా అని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో 22 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందుకు నిదర్శనం సీఎం సహాయ నిధి మంజూరు అని పేర్కొన్నారు. అనంతరం 22 మందికి మంజూరైన సుమారు రూ.12 లక్షలకు పైగా సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

● మహిళలను కించపరచడం క్షమించరాని నేరం


● రాజధానిపై, బడుగులపై దుష్ప్రచారం నీచం

● టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్



అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ డిమాండ్ చేశారు. రాజధానిపై దుష్ప్రచారం, మహిళల శీల హననం చేయించినందుకు, అమరావతిలో అధికంగా ఉన్న బీసీ, ఎస్సీలను అవమానించినందుకు, ప్రముఖ బౌద్ధ క్షేత్రంపై దాడి చేయించినందుకు క్షమాపణ చెప్పాలని కోరారు. కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్లించేందుకే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. పవిత్రమైన అమరావతిపై సాక్షి చానల్‌లో నీచాతి నీచమైన దుష్ప్రచార దాడి చేయించడం సిగ్గుచేటన్నారు. మహిళల శీల హననం చేయించిన జగన్ వెంటనే రాష్ట్ర ప్రజలకు, మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు, ఆధ్యాత్మిక వాదులకు క్షమాపణలు చెప్పాలన్నారు. సాక్షి డిబేట్‌లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు, కిరాయి బ్యాచ్ మహిళలను కించపరుస్తూ అత్యంత నీచపు వ్యాఖ్యలు చేశారు. ఇది రాష్ట్ర మహిళల వ్యక్తిత్వం మీద దాడి. ఆంధ్రుల కలల రాజ ధానిని నీచమైన భాషతో సాక్షి డిబేట్‌లో ఒక నీచుడు మాట్లాడి ఆడబిడ్డలను అవమానిం చాడు. జగన్ వైఖరిని ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య వాదులు రాజకీయాలకు అతీతంగా అందరూ ఖండించాలని ఖండించాలని కోరారు. ఈ తీవ్ర నేరపూరిత ప్రచారంపై ప్రభుత్వం, మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నీచ ప్రచారాలు జరగకుండా ప్రజలు నిరసనలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

# అనంతపురంలో తొలి కరోనా కేసు నమోదు



రాష్ట్రంలో కరోనా కలకలం రేపుతోంది. రోజు రోజుకు కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. తాజాగా జిల్లాలో తొలి కరోనా కేసు నమోదు అయ్యింది. నగరంలోని పాతూరుకు చెందిన ఓ మహిళకు జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చారు. ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు అనుమానంతో మహిళలకు కొవిడ్ పరీక్ష నిర్వహించగా పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో ఆస్పుపత్రిలో వైద్యం తీసుకోవాలని మహిళకు వైద్యులు సూచించారు. అయితే అందుకు ఆమె నిరాకరించింది. హోం ఐసోలేషన్‌లో ఉంటానని వైద్యులకు మహిళ చెప్పినట్లు తెలుస్తోంది.

# ఆరోగ్యాన్ని కాపాడుకుందాం... కందికుంట వెంకట ప్రసాద్



కదిరి (చైతన్యరథం): ప్రజలందరూ సామాజిక బాధ్యతగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి తేరు వీధిలో యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ టీఎస్ చేతన, జేసీ అభిషేక్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటే, దేశంలో ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందన్నారు. తద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతిఒకరు యోగాసనాలు వేయడం వల్ల శారీరక, మానసిక రుగ్మతులు దూ రమవుతాయని పేర్కొన్నారు. పుట్టపర్తిలో గత నెల 21నుంచి యోగా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆరోగ్యం కోసం ప్రతి ఒకరు కొంత సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వీవీఎస్ శర్మ, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, మున్సిపల్ చైర్పర్సన్ దిల్‌షాదున్నీషా, తహసీల్దార్ మురళీక్రిష్ణ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాధ్యతతో ప్రజా సేవ చేయండి : ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్




మైదుకూరు (చైతన్యరథం): మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం బాధ్యతగాపని చే సి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. టీడీపీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచే సేవారికి పార్టీలో ఉన్నతస్థానం లభిస్తుందనడానికి ఏపీ రవీంద్రకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడమేనని ఆయన అన్నారు. మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఏపీ రవీంద్ర సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. రవీంద్ర ఇంటి వద్ద నుంచి భారీ ర్యాలీగా జిల్లా పరిషత్ హైస్కూల్ వద్దకు చేరుకొన్నారు. అక్కడ మార్కెట్ కమిటీ అధికారులు చైర్మన్‌గా ఏపీ రవీంద్ర, వైస్ చైర్మన్‌గా నాయబ్‌రసూల్, మెంబర్లుగా ఎ.భారతి, పి కార్తీక, ఎస్ హుసేన్‌బీ, జి లక్ష్మీ భరత్, జయలక్ష్మి, ఎస్ వనజ, ఆశీర్వాదం, క్రిష్ణనాయక్, వెంకటరమణయ్య, వెంకటసుబ్బమ్మ, క్రిష్టారెడ్డి, వెంకటరామిరెడ్డి, రత్నమ్మలు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టా మాట్లాడుతూ మున్సిపాలిటీలో నీటి సమ స్య లేకుండా పోయిందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు హరిప్రసాద్, పార్టీ పట్టణ అధ్య క్షుడు దాసరిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మెంబరు యాపరాల చిన్న, పం దిటి మల్లోత్ర, భీమయ్య, సుబ్బారెడ్డి, అన్నవరం సుధాకర్‌రెడ్డి, పుట్టా ప్రభాక రయాదవ్, కేశ ఎరికిలయ్య, బండి అమర్ నాథ్, తుపాకుల రమణ, ధన పాల యుగంధర్, ధనపాల భారతి, నాగశివారెడ్డి పాల్గొన్నారు.

# జమ్మలమడుగులో విషాదం... పెన్నానదిలో తండ్రీకుమారుడు గల్లంతు



కడప (చైతన్యరథం): కడప జిల్లా జమ్మలమడుగులో విషాదం చోటు చేసుకుంది. కడప జిల్లా జమ్మలమడుగు ముద్దనూరు రోడ్డులోని పెన్నా నదిలో ఈతకు వెళ్లిన తండ్రీకుమారుడు గల్లంతయ్యారు. జమ్మలమడుగు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న జమ్మలమడుగు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టారు. గజ ఈతగాళ్ల సహాయంతో మొదట కుమారుడు జోయల్(16), తర్వాత తండ్రి మనోహర్ (40) మృతదేహాలను వెలికి తీశారు. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో అక్కడున్న వారి మనసు కలచివేసింది. జమ్మలమడుగు బీసీ కాలనీలో ఉన్న సోదరిని చూడటానికి మనోహర్ కుటుంబంతో సహ శుక్రవారం రాత్రి చేరుకున్నారు. శనివారం కుటుంబ సభ్యులంతా గండికోటకు వెళ్లి తిరిగి వస్తున్నారు. గండికోటలో జలపాతాలు లేవు అని, కాసేపు నదిలో ఈత కొడతామని పెన్నా వంతెన కిందకు చేరుకున్నారు. తండ్రి మనోహర్ గుంతలోకి జారిపోతుండగా, కుమారుడు జోయల్ పట్టుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఇద్దరూ లోతైన గుంతలో కూరుకుపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. మనోహర్ కుటుంబం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు అల్లూరి జిల్లాలో ఓ పర్యాటక బృందానికి విహారంలో విషాదం నెలకొంది. మోతుగూడెం సమీపంలో సీలేరు నదిలో ఒకరు గల్లంతయ్యారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం దేవరపల్లికి చెందిన 20 మంది భవన కార్మికుల బృందం అల్లూరి జిల్లా మోతుగూడెం సమీపంలో ధారాలమ్మ పిక్నిక్ స్పాట్‌కు వచ్చారు. సీలేరు నదిలో స్నానం చేస్తుండగా అకస్మాత్తుగా నీటి ఉద్ధృతి పెరిగింది. దీంతో ఐదుగురు కొట్టుకుపోతుండగా నలుగురిని స్థానికులు, పోలీసులు కాపాడారు. 18 ఏళ్ల అభిలాష్ అనే యువకుడు గల్లంతయ్యాడు. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పర్యటన ప్రాంతాల్లో వర్షాలు ఉద్ధృతికి గడ్డలు, వాగులు పొంగుతాయని, పర్యాటకులు గమనించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కలవకూరు డ్యామ్‌లో పడి ఇద్దరు మృతి చెందారు. మృతులను శ్రీకాళహస్తికి చెందిన నిఖిల్ (8), లిఖిత (13)గా గుర్తించారు.

# ఘనంగా పినాక ఉచిత శిక్షణ తరగతుల ముగింపు వేడుక

**●కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు హితబోధ చేసిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కల్లూరు తహసీల్దార్ కె.ఆంజనేయులు**




కర్నూలు (చైతన్యరథం): రాయలసీమలోని 10కేంద్రాలలో ప్రతి సంవత్సరం ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి మరియు కర్నూలు జిల్లాలో అమీలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ చాపే ఆధ్వర్యంలో 21రోజులపాటు పూర్తి ఉచితంగా పినాక ఉచిత శిక్షణ తరగతులు గత ఏడు సంవత్సరాలుగా విజయవంతంగా నడుపబడుతున్నాయి అందులో భాగంగా కర్నూలు పినాక సెంటర్(శ్రీలక్ష్మీ హైస్కూల్)లో 21రోజులు పూర్తిచేసుకుని శుక్రవారం సాయంత్రం ముగింపు వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది పినాక కోర్స్ డైరెక్టర్,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, కల్లూరు తహసీల్దార్ కె.ఆంజనేయులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... అనేక ప్రతికూల పరిస్థితుల్లో కూడా మొక్కవోని దీక్షతో సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో కర్నూలు ఎంపీ స్థానానికి ప్రయత్నించి పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఎంపీ టికెట్ పొందడమేగాక అఖండ విజయం సాధించామని దీనంతటికీ ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ కారణాలని వాటిని పినాకలో విద్యార్థులకు శిక్షణ ఉచితంగా ఇవ్వడమేగాక భోజనం, వసతి సదుపాయాలు కల్పించిన ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆదర్శనీయులని అన్నారు. పినాకలో శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప స్థాయిలలో ఉండాలని ఆకాంక్షించారు. కల్లూరు తహసీల్దార్ కె.ఆంజనేయులు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో కృషిచేస్తే తప్పకుండా విజేతలవుతారని తమలాంటి పరిస్థితి ఏ విద్యార్థికి రాకూడదన్న ఉద్దేశంతో పదిమందికి విద్యను, జ్ఞానాన్ని పంచుతున్న ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ గొప్ప వ్యక్తులన్నారు. అనంతరం పినాక బృందం ఎంపీ బస్తిపాటి నాగరాజుని, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ హైస్కూల్ డైరెక్టర్ పీ.దీక్షిత్, ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ బలరాం,కురువ సంఘం ప్రధాన కార్యదర్శి రంగస్వామి, కె.రామకృష్ణ, గణిత అధ్యాపకులు ఈశ్వరయ్య, మదాసిమదారి కురువ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మదాసికురువ సుంకన్న,మదాసి మదారి కురువ సంఘం రాష్ట్ర నాయకులు,గొరైల సొసైటి డైరెక్టర్ మద్దిలేటి,పినాక అధ్యాపకులు సునీతా రోజ్, జాయిస్, స్వర్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నన్ను నడిపించిన నాన్నను ఎప్పటికీ మరువలేను

**●తన తండ్రి కొండన్న జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**●కొండన్న ఘాట్ వద్ద ఘనంగా నివాళులు... అన్నదాన కార్యక్రమం**



రాప్తాడు (చైతన్యరథం): నా చేయిపట్టుకుని నడిపించి.. నా జీవన ప్రయాణంలో ఎన్నో కష్టాల్లో తోడున్న నా తండ్రి ధర్మవరపు కొండన్నను ఎప్పటికీ మరువలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో కొండన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తన తల్లి, సోదరుడు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి కొండన్న ఘాట్ వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తన తండ్రితో ఉన్న అనుబంధం గురించి నెమరువేసుకున్నారు. ఒకప్పుడు చేయి పట్టి బడికి పంపించి.. పెళ్లి చేసి, భర్త మరణంతో దుఃఖసాగరంలో ఉన్నప్పుడు చేయి పట్టి నిలబెట్టి.. అనుక్షణం నా వెంట ఉన్న వ్యక్తి నా తండ్రి అన్నారు. నా కష్ట సుఖాల్లో ఎప్పుడూ తోడుగా ఉన్నారన్నారు. తండ్రి మరణం అందరిబిడ్డల్లాగే నాకు కూడా తీరని లోటని.. ఆయన్ని ఎప్పటికీ మరువలేనని ఎమ్మెల్యే సునీత అన్నారు.

**అభం శుభం తెలియని బాలిక విషయంలో కూడా నీచ రాజకీయాలేనా**

వైసీపీ నాయకులు ఇప్పటి వరకు శవాలను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేశారనుకుంటే.. ఇప్పుడు అమాయక మైనర్ బాలిక విషయంలో కూడా వికృత రాజకీయాలు చేస్తున్నారంటూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజమెత్తారు. రామగిరి మండలంలోని కర్నాటక సరిహద్దులో ఉన్న ఒక గ్రామంలో మైనర్ బాలికపై అఘాయిత్యం చేసిన సంఘటనలో టీడీపీ నేతలు ఉన్నారని.. వారిని పరిటాల సునీత వెనకేసుకొస్తున్నారంటూ సాక్షి దిన పత్రికలో వచ్చిన వార్త మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దుష్టులు, బాధితులను ఒకే గాటిన కడితే ఎలా?

**- విదేశాంగ మంత్రి జై శంకర్**



న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్, బాధిత భారత్‌ను ఒకే గాటిన కట్టడాన్ని తాము అంగీకరించబోమని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. దుష్టులు ఎప్పటికీ బాధితులతో సమానం కాదని.. భారత్ ఉగ్రవాదాన్ని ఎన్నటికీ సహించబోదని స్పష్టం చేశారు. బ్రిటన్ విదేశాంగశాఖ మంత్రి డేవిడ్ లామీతో శుక్రవారం ఢిల్లీలో భేటీ అయిన సందర్భంగా జై శంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన బ్రిటన్ ప్రభుత్వానికి జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. ఉగ్రవాదాన్ని మేం ఎన్నటికీ సహించబోం. ఉగ్రవాదాన్ని సహించకూడదనే విధానాన్ని భారత్ అనుసరిస్తోంది. చెడుకు పాల్పడే వారిని, దానివల్ల బాధితులయ్యే వారిని సమానంగా చూస్తామంటే మేం ఎన్నటికీ అంగీకరించబోం, ఇది మా భాగస్వామ్య దేశాలు కూడా అర్థం చేసుకోవాలని ఆశిస్తున్నామని జై శంకర్ అన్నారు. ఈ భేటీ సందర్భంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యపరమైన చర్చలు జరిపినట్లు జాతీయ మీడియా పేర్కొంది.

ఇదిలాఉండగా.. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమాన్ని ప్రపంచ దేశాలు ఖండించి భారత్‌కు మద్దతు ప్రకటించాయి. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపాయి. ఈ ఘటన తర్వాత భారత్ 'ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్‌పై దాడులు చేసింది. కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్ ప్రాయోజిత తీవ్రవాదం, ఆపరేషన్ సిందూర్‌పై వివిధ దేశాలకు వివరించడానికి అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలకు వెళ్లిన సంగతి తెలిసిందే.

# దండకారణ్యంలో ఎన్‌కౌంటర్

**- ఐదుగురు మావోల మృతి**



చర్ల: ఛత్తీస్‌గఢ్ లోని దండకారణ్యం గత కొన్ని రోజులుగా కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ సమీపంలో జరుగుతున్న ఆపరేషన్లో మూడోరోజు మరో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీ హైడ్రేషన్, పాముకాటు, తేనెటీగలు దాడి చేయడంతో కొందరు జవాన్లు అస్వస్థతకు గురయ్యారు. గాలింపు సమయంలో మరికొందరు జవాన్లకు గాయాలయ్యాయి. గత మూడు రోజులుగా నేషనల్ పార్క్ పరిసరాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆపరేషన్ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. గడిచిన రెండు రోజుల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు సుధాకర్, భాస్కర్ మృతి చెందారు. సుధాకర్‌పై రూ.కోటి, భాస్కర్‌పై రూ.5 లక్షల రివార్డ్ ఉంది. ప్రస్తుతం ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని భద్రతా బలగాలు వెల్లడించాయి.

80 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న నేషనల్ పార్క్ అటవీ ప్రాంతాన్ని ఇన్నాళ్లూ మావోయిస్టులు తమకు సురక్షిత ప్రాంతంగా భావించారు. ఈ విస్తీర్ణంలో ఒక్క పోలీస్ స్టేషన్ గానీ.. క్యాంప్ గానీ లేదు. దాన్ని మావోయిస్టులు అవకాశంగా తీసుకుని ఇక్కడ స్థావరం ఏర్పాటు చేసుకున్నారు. నిఘా వర్గాల పక్కా సమాచారంతో పోలీసులు ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ ఆపరేషన్లో డీఆర్‌ఎస్‌ఎఫ్, కోబ్రా దళాలు పాల్గొంటున్నాయి.

కర్రెగుట్టల నుంచి మొదలుకొని అబూజ్‌మడ్ పర్వతాలతోపాటు నేషనల్ పార్కులో అణువణువూ జల్లెడ పడుతుండటంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కొద్దిరోజుల క్రితం మావోల దళపతి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్ ఎదురుకాల్పుల్లో మృతిచెందగా.. నేషనల్ పార్కులో ఇప్పుడు అగ్ర కమాండర్లు మరణిస్తున్నారు. ఇదే ప్రాంతంలో భారత బలగాలకు మోస్ట్ వాంటెడ్ అయిన మావోయిస్టు నేత మడావి హిడ్మా కూడా ఉన్నట్లు సమాచారం. అతడి లక్ష్యంగానే ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

## రూ.20లక్షల విలువైన నగలున్న పర్సుతో ఉడాయించిన కోతి

**- గాలించి సొంతదారులకు అప్పగించిన పోలీసులు**





బృందావన్: ఆలయానికి వెళ్లిన ఓ కుటుంబం వద్ద ఉన్న రూ.20 లక్షల విలువైన నగల పర్సును కోతి కొట్టేయగా, కొన్ని గంటల తరువాత ఆ పర్సును కనిపెట్టిన పోలీసులు సొంతదారులకు అప్పగించిన ఘటన ఉత్తరప్రదేశ్లోని బృందావనంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బృందావన్ లోని బాంకే బిహారీ ఆలయానికి అలీఘఢ్‌కు చెందిన అభిషేక్ అగర్వాల్ అనే వ్యక్తి కుటుంబంతో కలిసి వచ్చాడు. గుడిలోకి వెళ్తున్న సమయంలో దొంగలు ఉంటారనే భయంతో అభిషేక్ భార్య తన రూ.20 లక్షల విలువైన నగలను తీసి పర్సులో పెట్టుకున్నారు. వారు గుడి నుంచి తిరిగివస్తుండగా బయట ఉన్న ఓ కోతి వారివద్ద ఉన్న రూ.20 లక్షల విలువైన నగలు ఉన్న పర్సును లాక్కొని ఇరుకైన సందుల గుండా పారిపోయింది. ఎంత వెతికినప్పటికీ లాభం లేకపోవడంతో వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీ సహాయంతో తీవ్ర గాలింపులు చేపట్టారు. కొన్ని గంటల తర్వాత కోతి పర్సును చెట్ల పొదల్లో పడేసి వెళ్లడంతో దానిని తీసుకొని అభిషేక్‌కు అప్పగించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## హనీమూన్ జంట అదృశ్యంలో వీడని మిస్టరీ

**- తెలియని నవ వధువు ఆచూకీ**



షిల్లాంగ్: హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లిన ఇండోర్ జంట అదృశ్యం కేసు మిస్టరీ ఇంకా వీడలేదు. హనీమూన్ కోసం వెళ్లిన ఈ నవ దంపతులు కొద్ది రోజులుగా కన్పించకుండా పోయిన సంగతి తెలిసిందే. వీరిలో భర్త రాజా రఘువంశీ మృతదేహాన్ని ఇటీవల గుర్తించగా.. అతడి భార్య సోనమ్ ఆచూకీ ఇంకా తెలియరాలేదు. తాజాగా వీరిద్దరికి సంబంధించిన ఓ సీసీ టీవీ ఫుటేజ్ బయటికొచ్చింది. ఆ వీడియోలో ఆమె ధరించిన చొక్కానే.. అనంతరం ఆమె భర్త మృతదేహం వద్ద గుర్తించడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. ఈ సీసీ టీవీ దృశ్యాలు స్థానిక మాధ్యమాల్లో ప్రసారమయ్యాయి. అందులో రఘువంశీ, సోనమ్ నలుపురంగు జాకెట్లు ధరించి ఓ స్కూటర్‌పై సూట్‌కేసుతో షిల్లాంగ్‌లోని ఓ హోమ్ స్టే వద్దకు వచ్చి లోపలికి వెళ్లి గది అద్దెకు తీసుకున్నారు. కాసేపటికి మళ్లీ అదే స్కూటర్‌పై బయటకు వెళ్లిపోయారు. ఆ సమయంలో సోనమ్ తెలుపు రంగు షర్ట్ ధరించి కన్పించారు. రఘువంశీ మృతదేహం లభించిన చోట ఈ షర్ట్ కూడా దొరికినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇక, సీసీ టీవీ దృశ్యాల్లో కన్పించిన స్కూటర్‌ను కూడా రఘువంశీ మృతదేహం లభించిన స్థలానికి సమీపంలోనే గుర్తించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఇంతకుముందు ఘటనాస్థలానికి కొద్ది దూరంలో రెయిన్‌కోట్‌ను పోలీసులు గుర్తించారు. అది సోనమ్‌దా కాదా? అన్నది ఇప్పుడే తేల్చలేమని చెప్పారు. తాజా ఆధారాలతో మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. సోనమ్‌ను కిడ్నాప్ చేసి ఉంటారని ఆమె కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు బయటికొచ్చిన సీసీ టీవీ ఫుటేజీ మే 22వ తేదీ నాటిది. ఆ మరుసటిరోజు నుంచే ఈ జంట కన్పించకుండా పోయింది.

రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు మేఘాలయ అధికారులు తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని అక్కడ పార్క్ చేసి అక్కడే ఉన్న ప్రసిద్ధిగాంచిన లివింగ్ రూట్ వంతెనను చూసేందుకు వెళ్లారని తెలిపారు. రాత్రి అక్కడ బస చేసి.. మర్నాడు ఉదయం బయటకు వెళ్లారని వివరించారు. ఆ తర్వాత నుంచి వీరి ఆచూకీ తెలియరాలేదు. 11 రోజుల తర్వాత రఘువంశీ మృతదేహాన్ని సోహ్రాలోని జలపాతం సమీపంలో లోతైన లోయలో గుర్తించారు. అతడిని ఎవరో కత్తితో పొడిచి చంపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## రోడ్డు మధ్యలో హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్




డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ జిల్లా గుప్తకాశీ ప్రాంతంలో శనివారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఒక ప్రైవేటు హెలికాప్టర్ రోడ్డు మధ్యలోనే అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. హెలికాప్టర్ టెయిల్ భాగం అక్కడే నిలిపి ఉంచిన కారును ఢీకొంది. అయితే ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. కేదార్‌నాథ్ వెళ్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో పైలట్ వెంటనే అప్రమత్తమై ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసినట్టు ఉత్తరాఖండ్ ఏడీజీ (శాంతిభద్రతలు) వి.మురుగేశన్ తెలిపారు. పైలట్ సహా హెలికాప్టర్‌లోని ఎవరూ గాయపడలేదని చెప్పారు. హెలికాప్టర్ టెయిల్ భాగం ఢీకొనడంతో అక్కడే నిలిపి ఉంచిన కారు దెబ్బతింది. ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమాచారం అందగానే మెడికల్, ఎమర్జెన్సీ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుంది.

క్రిస్టల్ ఏవియేషన్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన హెలికాప్టర్.. సిర్సి నుంచి కేదార్‌నాథ్‌కు వెళుతుండగా సాంకేతక లోపం తలెత్తిందని మురేగేషన్ తెలిపారు. దీంతో ముందు జాగ్రత్తగా సమీపంలోని హెలిప్యాడ్‌కు బదులుగా రోడ్డుపైనే ఎమర్జెన్సీ ల్యాండింగ్ జరిగినట్టు చెప్పారు. డీజీసీఏకు సమాచారం ఇచ్చామని, తక్కిన హెలికాప్టర్ సర్వీసులు యథాప్రకారం నడుస్తున్నాయని తెలిపారు.

ఇంతకు ముందు ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో మే 8న ప్రైవేటు హెలికాప్టర్ ఒకటి భాగీరథి నదికి సమీపంలో కుప్పకూలింది. 200 కిలోమీటర్ల లోతైన లోయలోకి జారిపడటంతో ఆరుగురు మృతి చెందారు. ఇద్దరు ప్రయాణికులు గాయపడ్డారు. మృతుల్లో నలుగురు ముంబై, ఇద్దరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారున్నారు.

## రాజస్థాన్‌లో అమానుషం..

**ఐసీయూలో మహిళా రోగిపై అత్యాచారం**



ఆల్వార్: రాజస్థాన్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. ఐసీయూలో చికిత్స పొందుతున్న ఓ మహిళపై అక్కడి నర్సింగ్ సిబ్బంది ఒకరు అత్యాచారానికి పాల్పడ్డాడు. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఆల్వార్‌లోని ఈఎస్‌ఐసీ మెడికల్ కాలేజీలో ఓ మహిళ (32) ఐసీయూలో చికిత్స పొందుతుండగా, ఆమె కుటుంబసభ్యులు వార్డు బయట వేచి ఉన్నారు. ఈ క్రమంలోనే నర్సింగ్ సిబ్బంది ఒకరు. ఐసీయూలోకి వచ్చి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనికి ముందు ఆ మహిళ బెడ్ చుట్టూ కర్టెన్లు వేసి బాధితురాలికి మత్తుమందు ఇచ్చాడు. ఈ క్రమంలో బాధితురాలు కొంచెం స్పృహలో ఉండటంతో తన కుటుంబసభ్యులను పిలిచేందుకు ప్రయత్నించినప్పటికీ లాభం లేకుండా పోయింది. ఆమె స్పృహలోకి వచ్చాక కుటుంబసభ్యులకు జరిగిన విషయం తెలియజేసింది.

కాగా.. బాధితురాలి భర్త ఆస్పత్రి సిబ్బందిని నిలదీయగా.. వారు దాన్ని ఖండించారు. ఆ వెంటనే దీనిపై కేసు నమోదు చేశారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించిన అధికారులు ఆమె వాంగ్మూలం కూడా రికార్డు చేశారు. సీసీ టీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇక, ఈ ఘటనపై విచారణ కమిటీని ఏర్పాటుచేస్తామని ఆస్పత్రి అధికారి ఒకరు పేర్కొన్నారు. తప్పు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# సర్దుబాటుకు సంకేతమా?

### - ట్రంప్‌పై బిగ్‌బాంబ్ పోస్టు డిలీట్ చేసిన మస్క్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య మాటల యుద్ధం నేపథ్యంలో, ఇంక వీరు మళ్లీ కలుస్తారా..? అనే పరిస్థితిలో కొత్త పరిణామం చోటుచేసుకుంది. ట్రంప్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ పెట్టిన పోస్టును మస్క్ తాజాగా తొలగించారు. అతిపెద్ద బాంబు పేల్చాల్సిన సమయం ఆసన్నమైందంటూ కొన్నిగంటల క్రితం మస్క్ పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే. అందులో సెక్స్ కుంభకోణంలో నిందితుడైన ఎప్‌స్టైన్‌కు సంబంధించిన దర్యాప్తు ఫైళ్లలో ట్రంప్ పేరు కూడా ఉందని ఆరోపించారు. అందువల్లే దర్యాప్తులో వెల్లడైన విషయాలను ఇప్పటివరకు బహిరంగంగా బయట పెట్టలేదని విమర్శించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో దీనికి సంబంధించిన నిజానిజాలు బయటపడతాయన్నారు. అది తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ పోస్టును ఆయన తొలగించారు. వారిద్దరి మధ్య సంధికి ఇదొక సూచిక అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇదిలా ఉంటే. ట్రంప్‌తో శాంతి కుదుర్చుకోవాలని మస్క్‌ను అమెరికన్ ఫండ్ మేనేజర్ బిల్ అక్మాన్ కోరారు. ఈ ఇద్దరికి మద్దతుగా మాట్లాడిన ఆయన.. మనం విడిగా ఉండటంకంటే కలిసి ఉంటేనే బలంగా ఉంటామని పోస్ట్ పెట్టారు. మీరు చెప్పింది తప్పుకాదంటూ దానికి మస్క్ బదులిచ్చారు. ఈ కుబేరుడిపై అధ్యక్షుడు బహిరంగ విమర్శలు చేయకుండా వైట్‌హౌస్ ప్రతినిధులు కృషి చేస్తున్నారని ఓ మీడియా కథనం పేర్కొంది.

కాగా.. ఈ విభేదాలపై అధ్యక్షుడు ట్రంప్‌ను మీడియా ప్రశ్నించగా.. 'నేను చాలా బిజీగా ఉన్నా. చైనా, రష్యా, ఇరాన్ సంబంధిత విషయాలపై పని చేస్తున్నా. నాకు చాలా పనులున్నాయి. ఎలాన్ మస్క్ గురించి ఇప్పుడు ఆలోచించడం లేదు. ఆయన బాగుండాలని మాత్రమే కోరుకుంటున్నా. మేం అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుంటున్నాం. ఆయన (మస్క్) చాలా సబ్సిడీలు పొందారు. పెద్ద మొత్తంలో డబ్బులు అందుకున్నారు. దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. అంతా పారదర్శకంగానే జరిగిందా? అనేది చూడాలి. మస్క్ లేకపోయినా మా ప్రభుత్వం కొనసాగుతుంది. ఎవరు లేకపోయినా అమెరికాకు ఏం కాదు.. ఒక్క నేను తప్ప" అని బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలు మస్క్ కంపెనీపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఈ సంస్థ షేర్లు దారుణంగా పతనమైన సంగతి తెలిసిందే.

# మస్క్‌కు.. రష్యా బంపర్ ఆఫర్!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ల మధ్య బంధం బీటలు వారిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే మస్క్‌కు రష్యా బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ దేశంలో పొలిటికల్ అసైలంలో ఉండేందుకు మస్క్‌కు అవకాశం కల్పిస్తామని పేర్కొంది. రష్యాకు చెందిన స్టేట్ డూమా ఫెడరేషన్ కమిటీ చైర్మన్ దిమిత్రి నోవికోవ్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మస్క్ పూర్తిగా భిన్నమైన ఆట ఆడతారని నేను అనుకుంటున్నా. ఆయనకు రాజకీయ శరణార్థిగా ఉండాల్సిన అవసరం లేదు. ఒకవేళ ఆయన అలా చేయాలనుకుంటే రష్యా సహకరిస్తుంది' అని పేర్కొన్నారు. ఎడ్వర్డ్ స్నోడెన్ లాగానే మస్క్‌కు రష్యాలో రాజకీయ శరణార్థిగా అవకాశం కల్పిస్తారా? అని అడిగిన ప్రశ్నకు ఆయన ఈవిధంగా సమాధానమిచ్చారు. అమెరికాకు చెందిన స్నోడెన్‌ను రాజకీయ శరణార్థిగా పరిగణిస్తూ రష్యా ఆశ్రయం కల్పించింది. ఈసందర్భంగా తర్వాత ఎన్నికల్లో డెమోక్రాట్లు రావాలని మస్క్ కోరుకోవడం లేదని తాను అనుకుంటున్నానని దిమిత్రి తెలిపారు. కాగా.. ట్రంప్, మస్క్ మధ్య నెలకొన్న వివాదంపై జోక్యం చేసుకునేందుకు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ నిరాకరించారు. ఇది యూఎస్ సమస్య అని, తమకు ఇందులో జోక్యం చేసుకొనే ఉద్దేశం లేదని వ్యాఖ్యానించారు. అధ్యక్షుడే స్వయంగా ఈ సమస్యను పరిష్కరించుకుంటారని తాము భావిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే. ట్రంప్‌తో శాంతి కుదుర్చుకోవాలని మస్క్‌ను అమెరికన్ ఫండ్ మేనేజర్ బిల్ అక్మాన్ కోరారు. ఈ ఇద్దరికి మద్దతుగా మాట్లాడిన ఆయన.. మనం విడిగా ఉండటం కంటే కలిసి ఉంటేనే బలంగా ఉంటామని పోస్ట్ పెట్టారు. మీరు చెప్పింది తప్పుకాదంటూ దానికి మస్క్ బదులిచ్చారు. ఈ కుబేరుడిపై అధ్యక్షుడు బహిరంగ విమర్శలు చేయకుండా వైట్ హౌస్ ప్రతినిధులు కృషి చేస్తున్నారని ఓ మీడియా కథనం పేర్కొంది.

కాగా.. ఈ విభేదాలపై అధ్యక్షుడు ట్రంప్‌ను మీడియా ప్రశ్నించగా.. 'నేను చాలా బిజీగా ఉన్నా. చైనా, రష్యా, ఇరాన్ సంబంధిత విషయాలపై పని చేస్తున్నా. నాకు చాలా పనులున్నాయి. ఎలాన్ మస్క్ గురించి ఇప్పుడు ఆలోచించడం లేదు. ఆయన బాగుండాలని మాత్రమే కోరుకుంటున్నా. మేం అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుంటున్నాం. ఆయన (మస్క్) చాలా సబ్సిడీలు పొందారు. పెద్ద మొత్తంలో డబ్బులు అందుకున్నారు. దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. అంతా పారదర్శకంగానే జరిగిందా? అనేది చూడాలి. మస్క్ లేకపోయినా మా ప్రభుత్వం కొనసాగుతుంది. ఎవరు లేకపోయినా అమెరికాకు ఏం కాదు.. ఒక్క నేను తప్ప" అని బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలు మస్క్ కంపెనీపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఈ సంస్థ షేర్లు దారుణంగా పతనమైన సంగతి తెలిసిందే.

# టారిఫ్ యుద్ధంలో రాజీ!

### లండన్‌లో అమెరికా-చైనా వాణిజ్య చర్చలు - ట్రంప్-జిన్‌పింగ్ ఫోన్‌కాల్ ప్రభావం..



ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా–చైనా తమ వాణిజ్య వివాదాలను తగ్గించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో చైనా ప్రతినిధులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సలహాదారుల మధ్య సోమవారం లండన్‌లో వాణిజ్య చర్చలు జరగనున్నాయి. తమ దేశం తరపున ట్రెజరీ మంత్రి స్కాట్ బెసెంట్, వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్, వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ పాల్గొంటారని ట్రంప్ వెల్లడించారు. అలాగే ఈ సమావేశం బాగా జరగాలని ఆకాక్షించారు. చైనా అధ్యక్షుడు జిన్పింగ్‌తో ట్రంప్ ఫోన్ కాల్లో మాట్లాడిన తర్వాత ఈ చర్చల ప్రకటన రావడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క. ఆ పరిణామాలతో అమెరికా జీడీపీలో క్షీణత కనిపించింది. చైనా విషయానికొస్తే అమెరికాకు గత నెలలో ఎగుమతులు భారీగా తగ్గడంతో, ఆ దేశ తయారీ పరిశ్రమపై ప్రభావం పడింది. చైనా ఫ్యాక్టరీల కార్యకలాపాలు 16 నెలల క్షీణతకు చేరాయి. దాంతో ఇరుదేశాలూ వాణిజ్య యుద్ధంలో సంధికి వచ్చాయి. వాణిజ్య వివాదాలను పరిష్కరించుకోవడానికి, మరిన్ని చర్చలు జరిపే నిమిత్తం టారిఫ్ యుద్ధానికి 90 రోజుల విరామం ఇస్తున్నట్టు ప్రకటించాయి. జెనీవాలో ఇరువర్గాల మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ప్రకటనలు వెలువడిన సంగతి తెలిసిందే. "చైనాతో మంచి భేటీ జరిగింది. చాలా విషయాలు చర్చకు వచ్చాయి. కొన్నింటిపై ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది. రెండు దేశాలకు ప్రయోజనకర నిర్ణయాలు తీసుకోవాలనే మేం కోరుకుంటున్నాం. మంచి పురోగతి లభించింది" అని ఆయన రాసుకొచ్చారు.

ఈనేపథ్యంలో లండన్‌లో మరోసారి చర్చలు జరగనున్నాయి. ఈ విషయాన్ని ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. వాటికి సంబంధించి ఇతర వివరాలు షేర్ చేయలేదు. అయితే చైనా తరపున ఎవరు హాజరవుతారో తెలియాల్సి ఉంది. గురువారం చైనా అధినేత షీ జిన్పింగ్‌తో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడిన సంగతి తెలిసిందే. దాదాపు గంటన్నరపాటు సాగిన ఈ సుదీర్ఘ సంభాషణ సానుకూలంగా ముగిసిందని ట్రంప్ ప్రకటించారు. సుంకాలతోపాటు అరుదైన మూలకాల (రేర్ ఎర్త్ మినరల్స్) సరఫరా విషయంలో తలెత్తిన అవరోధాలను తొలగించే దిశగా త్వరలో రెండు దేశాల మధ్య చర్చలు సాగుతాయని వెల్లడించారు. వాణిజ్య ప్రతిష్టంభన తొలగింపే ఈ చర్చల లక్ష్యం కాబోతోందని వివరించారు. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య జరగనున్న చర్చలకు లండన్ వేదికగా మారింది.

'ది అమెరికా పార్టీ'..

## కొత్త చర్చకు తెరలేపిన ఎలాన్ మస్క్

### పార్టీ పేరు ఇదేనంటూ మీడియా కథనాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విభేదాల వేళ టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఓ ఆసక్తికర చర్చకు తెరలేపిన సంగతి తెలిసిందే. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి ప్రస్తావించిన ఆయన.. తాజాగా దీనిపై తన 'ఎక్స్' మాధ్యమంలో ఓటింగ్ నిర్వహించారు. ఆసక్తికరంగా 80శాతం మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. ఈక్రమంలోనే 'ది అమెరికా పార్టీ' అంటూ ఆయన చేసిన పోస్ట్ చర్చ నీయాంశమైంది. అసలేం జరిగిందంటే.. ట్రంప్‌నకు వ్యతిరేకంగా పోస్టులు చేస్తున్న మస్క్.. 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ స్థాపించడానికి ఇది తగిన సమయమా? అంటూ తన 22కోట్ల పాలోవర్లను 'ఎక్స్'లో ప్రశ్నించారు. దీని కోసం పోల్ పెట్టారు. అనంతరం ఆ ఓటింగ్ ఫలితాన్ని ప్రకటిస్తూ.. "ప్రజలు చెప్పారు. 80శాతం మందికి ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ ఇప్పుడు అవసరమే. దీన్ని 80శాతం మంది అంగీకరించారు" అని వెల్లడించారు. 'ది అమెరికా పార్టీ' అంటూ మస్క్ ఈ పోస్ట్ చేయడంతో.. ప్రపంచ కుబేరుడు ఇదే పేరుతో కొత్త పార్టీ పెట్టబోతున్నారంటూ ప్రచారం మొదలైంది. దీనిపై మస్క్‌నుంచి ఇంకా అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.

ట్రంప్–మస్క్ మధ్య విభేదాలు తీవ్రంగా మారిన సంగతి తెలిసిందే. బహిరంగంగానే వీరిద్దరూ పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయానికి తానే కారణమని మస్క్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ తోసిపుచ్చారు. తానెవరి సాయం లేకుండా నెగ్గానని సమాధానమిచ్చారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డోజ్) నుంచి తప్పించినందుకే, మస్క్‌కు అంత ఆక్రోశమని అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇదే సమయంలో టెస్లా అధినేత కూడా సంచలన ఆరోపణలు చేశారు. లైంగిక వేధింపుల నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టైన్ కేసులో ట్రంప్ పాత్ర ఉందని, అందుకే ఆ కేసు దస్త్రాలను పూర్తిస్థాయిలో ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఈ పరిణామాల వేళ మస్క్ కొత్త పార్టీ చర్చ తీసుకురావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## అక్రమ వలసదారుల అరెస్ట్

### లాస్‌ఏంజెలెస్‌లో ఆందోళనాకారులపై టియర్ గ్యాస్

అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. తాజాగా ట్రంప్ ఆదేశాల మేరకు అక్రమ వలసదారుల ఏరివేతకు ఫెడరల్ అధికారులు శుక్రవారం లాస్‌ఏంజెలెస్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నగరంలోని ఫ్యాషన్ డిస్ట్రిక్ట్ ఫెడరల్ ఏజెంట్లు అక్రమ వలసదారుడనే కారణంతో ఒక దుస్తుల వ్యాపారిపై దాడి చేసి, అనేకమంది ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారి చర్యలకు వ్యతిరేకంగా లాస్‌ఏంజెలెస్‌లో ప్రజలు పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు. వందల సంఖ్యలో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. రోడ్లపైకి రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లాఠీలు, టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. పదుల సంఖ్యలో నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. సర్వీస్ ఎంప్లాయీస్ ఇంటర్నేషనల్ యూనియన్ కాలిఫోర్నియా అధ్యక్షుడు డేవిడ్ హుయెర్టాను కూడా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మరింత రెచ్చిపోయిన ఆందోళనకారులు లాస్ ఏంజెలెస్‌లోని ఫెడరల్ భవనం వెలుపల వందలాదిమంది గుమిగూడి.. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులను అడ్డుకోవడానికి ఫెడరల్ అధికారులు వారిపై పెప్పర్ స్ప్రేను ఉపయోగించారని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. అక్రమ వలసదారులను దేశంనుంచి పంపడానికి అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే వారిని అరెస్ట్ చేశామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అక్రమ వలసదారులను గుర్తించి రోజుకు కనీసం 3వేల మందిని అరెస్ట్ చేయాలని వైట్‌హౌస్ సహాయకుడు స్టీఫెన్ మిల్లర్ తమకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే లాస్ ఏంజెలెస్‌లో దాదాపు 44మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశామని.. తమను అడ్డుకోవడానికి ప్రయత్నించిన మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు.

## తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్-2025లో

# గోల్డ్ మెడల్‌తో మెరిసిన తెలుగు తేజం జ్యోతి యర్రాజీ!

### 12.99 సెకన్ల టైమింగ్‌తో 100 మీటర్ల హర్డిల్స్‌లో విజయం - భారత అథ్లెట్ల ఖాతాలో నాలుగు గోల్డ్ మెడల్స్

తెలుగు తేజం, భారత హర్డిల్ క్వీన్ జ్యోతి యర్రాజీ మరోసారి సత్తా చాటింది. తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్-2025లో బంగారు పతకం సాధించింది. శనివారం జరిగిన 100 మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో జ్యోతి 12.99 సెకన్లలో రేసును పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. చివరి రెండు హర్డిల్స్ వరకు వెనుకంజలో ఉన్న జ్యోతి యర్రాజీ రెప్పపాటు సమయంలో అందరినీ దాటుకుంటూ వచ్చి విజేతగా నిలిచింది. ప్రస్తుతం జ్యోతి యర్రాజీ రేసుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బంగారు పతకం సాధించిన జ్యోతి యర్రాజీకి తెలుగు రాష్ట్రాల ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు.

**నాలుగు గోల్డ్ మెడల్స్**

జ్యోతితో పాటు పూజ, తేజస్ శిర్సే, అబ్దుల్లా అబూబాకర్ బంగారు పతకాలు సాధించారు. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్ రేసును తేజస్ శిర్సే 13.52 సెకన్లలో పూర్తి చేసి పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఇది అతని కెరీర్ బెస్ట్ టైమింగ్ కావడం విశేషం. పురుషుల ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ తన మూడో ప్రయత్నంలో 16.21 మీటర్లు దూకి బంగారు పతకం గెలిచాడు. మహిళల 1500 మీటర్ల రన్నింగ్ ఈవెంట్‌లో పూజ 4:11.65 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో నాలుగు బంగారు పతకాలు చేరాయి. ఈ మెడల్స్ సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

**జోరులో జ్యోతి..**

జ్యోతి యర్రాజీ సూపర్ ఫామ్‌లో ఉంది. ఇటీవల సౌత్‌కొరియా వేదికగా జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లోనూ జ్యోతి యర్రాజీ గోల్డ్ మెడల్ సాధించింది. ఈ టోర్నీలో 100 మీటర్ల హర్డిల్స్‌ను జ్యోతి యర్రాజీ 12.96 సెకన్లలోనే పూర్తి చేసింది.

కేరళ వేదికగా ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ 2025 పోటీల్లోనూ జ్యోతి యర్రాజీ బంగారు పతకం సాధించింది. ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన నేషనల్ గేమ్స్‌లోనూ జ్యోతి యర్రాజీ 100 మీటర్ల హర్డిల్స్‌తో పాటు 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలు గెలిచింది.






**నంబర్ వన్ సబాలెంకాకు షాక్..**

## ఫ్రెంచ్ ఓపెన్ మహిళల ఛాంప్ కోకో గాఫ్

**పదేళ్ల తర్వాత అమెరికా క్రీడాకారిణికి టైటిల్**

2025 ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ విభాగంలో అమెరికా యువ టెన్నిస్ స్టార్ కోకో గాఫ్ చరిత్ర సృష్టించింది. ఫైనల్‌లో ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారిణి అరినా సబాలెంకాపై 6-7(5), 6-2, 6-4 స్కోర్‌తో విజయం సాధించి, తన తొలి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుంది.

ఈ విజయంతో గాఫ్ తన కెరీర్‌లో రెండో గ్రాండ్ స్లామ్‌ను గెలుచుకుంది. 2015 తర్వాత ఫ్రెంచ్ ఓపెన్‌ను గెలిచిన తొలి అమెరికన్ మహిళా టెన్నిస్ క్రీడాకారిణిగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో మొదటి సెట్‌ను ట్రైబ్రేక్‌లో కోల్పోయినా, అనంతర సెట్లలో అద్భుతంగా పుంజుకొని గాఫ్ తిరుగులేని ఆటతీరు కనబరిచింది.

2022లో ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్న గాఫ్, పోలాండ్ స్టార్ ఇగా స్వియాటెక్ చేతిలో ఓడిపోయింది. ఇప్పుడు మరోసారి ఫైనల్‌కు చేరిన గాఫ్ టైటిల్‌ను గెలుచుకోవడం విశేషం.

ఈ విజయంపై కోకో గాఫ్ మాట్లాడుతూ.. నా జీవితంలో మర్చిపోలేని ఘట్టం. అరినా (సబాలెంకా) గొప్ప పోటీ ఇచ్చింది. నా జట్టు, అభిమానుల సహకారంతో ఈ రోజు చరిత్రను సృష్టించగలిగాను," అని అన్నారు.

ఈ విజయంతో గాఫ్ వృత్తిపరంగా మరింత స్థిరంగా నిలవనుందన్న నిపుణుల అభిప్రాయం. 21 ఏళ్ల గాఫ్, ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా నిలిచి, అమెరికన్ టెన్నిస్‌కు కొత్త శకానికి నాంది పలికింది.

**నేడు పురుషుల సింగిల్స్ ఫైనల్**

2025 ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో జానిక్ సిన్నర్, కార్లోస్ అల్కరాజ్ ఆదివారం తలపడతారు. సిన్నర్ సెమీఫైనల్లో నొవాక్ జోకోవిచ్‌ను 6-4, 7-5, 7-6(3)తో ఓడించి ఫైనల్‌కు చేరాడు. అల్కరాజ్.. లొరెంజో ముసెట్టి గాయంతో రిటైర్ కావడంతో ఫైనల్‌కు చేరాడు. ఈ ఫైనల్‌లో ప్రపంచ నంబర్ వన్, నంబర్ 2 ఆటగాళ్లు తలపడటం విశేషం.

# టీమిండియాను తక్కువగా అంచనా వేయం: క్రిస్ వోక్స్




రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండా టీమిండియాతో టెస్ట్ క్రికెట్ ఆడటం మాకు కొంత సులభమే అయినప్పటికీ ఆ జట్టును తక్కువగా అంచనా వేయబోమని ఇంగ్లండ్ స్టార్ పేసర్ క్రిస్ వోక్స్ అన్నాడు. ఈ ఇద్దరు టెస్ట్ ఫార్మాట్‌లో ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడారని కొనియాడాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు వరుసగా టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ముందుగా రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించగా... ఆ తర్వాత కోహ్లీ తన నిర్ణయాన్ని వెల్లడించాడు. అత్యంత ఫిట్‌గా ఉండే కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. సెలెక్టర్ల సూచనలతోనే ఈ ఇద్దరు ఆటగాళ్లు సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికినట్లు వార్తలు వచ్చాయి. దాంతో కోహ్లీ, రోహిత్ లేకుండానే టీమిండియా.. ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లింది.

అక్కడ ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తోనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)2025-27 ఎడిషన్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్‌ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్రిస్ వోక్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్, విరాట్ లేకున్నా.. టీమిండియాను తక్కువ అంచనా వేయలేమని చెప్పాడు.

'గత కొన్నేళ్లుగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు అసాధారణ ప్రదర్శన చేశారు. ఆట పరంగా చూస్తే.. టెస్ట్ క్రికెట్‌లో వారు లేకపోవడం నిజంగా సిగ్గు చేటు. కానీ భారత క్రికెట్‌కు మంచి బ్యాటింగ్ డెప్త్ ఉంది. కోహ్లీ, రోహిత్ గైర్హాజరీలో యువ ఆటగాళ్లు తమను తాము నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన ఆటగాళ్లే వస్తారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా భారత జట్టు కఠినమైన ప్రత్యర్థే. ఎక్కడ ఆడినా గట్టి పోటీ ఇస్తారు. భారత బ్యాటర్లు ఎప్పుడూ మెరుగైన ప్రదర్శన చేస్తారు. ఈ సిరీస్‌లో మాకు కఠినమైన సవాల్ ఎదురు కానుంది. అనధికారిక టెస్ట్‌లో కేఎల్ రాహుల్ అద్భుతంగా ఆడాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఓవైపు ఇంగ్లండ్ లయన్స్ బౌలర్లు ఆధిపత్యం చెలాయించగా.. మరోవైపు కేఎల్ రాహుల్ క్రీజులో నిలబడి ఆడాడు.'అని క్రిస్ వోక్స్ చెప్పుకొచ్చాడు. ఈ అనధికారిక టెస్ట్‌లో 20 ఓవర్లు వేసిన క్రిస్ వోక్స్(3/60) మూడు వికెట్లు తీసాడు.

# జోరు కొనసాగిస్తున్న వైభవ్ సూర్యవంశీ




రాజస్థాన్ రాయల్స్ సిక్సర పిడుగు వైభవ్ సూర్యవంశీ తన జోరును కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఉన్న వైభవ్ సూర్యవంశీ.. భారత అండర్ 19 టీమ్‌తో కలిసి ఇంగ్లండ్ పర్యటనకు సిద్ధమవుతున్నాడు. శనివారం జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ సిక్సర్ల మోత మోగించాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

భారత అండర్ 19 జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఇంగ్లండ్ అండర్ 19తో కలిసి మూడు ఫార్మాట్ల సిరీస్ ఆడనుంది. ఈ క్రమంలోనే బీసీసీఐ.. అండర్ 19 టీమ్‌కు ఎన్‌సీఏలో ప్రాక్టీస్ క్యాంప్ ఏర్పాటు చేసింది. ప్రాక్టీస్ మ్యాచ్‌లో సూర్యవంశీ తనకే సాధ్యమైన షాట్స్ ఆడాడు. వినూత్న షాట్స్‌తో పరుగులు రాబట్టాడు.

ఐపీఎల్ 2025 సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ అసాధారణ ప్రదర్శన కనబర్చిన విషయం తెలిసిందే. 14 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేయడమే కాకుండా ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు. ఆ తర్వాత 35 బంతుల్లో సెంచరీ నమోదు చేసి ఈ ఘనతను అందుకున్న అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఈ సీజన్‌కే హైలైట్‌గా నిలిచింది.

ఆలస్యంగా అవకాశం అందుకున్న వైభవ్ 7 మ్యాచ్‌ల్లో 36 యావరేజ్.. 206.55 స్ట్రైక్‌రేట్‌తో 252 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీతో పాటు హాఫ్ సెంచరీ ఉంది.

ఈ ప్రదర్శనతో వైభవ్.. సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్‌గా నిలిచాడు. ఈ అవార్డ్ కింద అతనికి రూ. 10 లక్షల క్యాష్ రివార్డ్ దక్కింది. అలాగే టాటా కర్వ్ కారు కూడా బహుమతిగా లభించింది. అయితే, అతని వయస్సు 14 ఏళ్లు మాత్రమే కావడంతో, కారు నడపడానికి మరో నాలుగు ఏళ్లు ఆగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఆర్థికంగా ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న వైభవ్‌కు ఈ సీజన్‌తో భారీ క్యాష్ అవార్డ్ దక్కింది. వేలంలో కోటి 10 లక్షల రూపాయలకు రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు చేయగా.. అద్భుత ప్రద్శనతో అంతర్జాతీయంగా గుర్తింపు దక్కింది. అయితే వైభవ్ రాణించినా.. రాజస్థాన్ రాయల్స్ లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది.




## ఆసక్తికరంగా శంబాల టీజర్

టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ హీరోగా సరైన హిట్ కోసం చూస్తున్నాడు. తన కెరీర్‌లో ఎప్పటికప్పుడు కొత్త కాన్సెప్ట్‌లని చేస్తున్నాడు. అలా ఆదినుంచి వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ "శంబాల". దర్శకుడు యుగంధర్ ముని తెరకెక్కించిన ఈ సినిమా నుంచి మేకర్స్ ఒక ఇంట్రెస్టింగ్ టీజర్ కట్‌ని తాజాగా విడుదల చేశారు. సైన్స్‌కి కూడా అందని ప్రశ్నలు.. ఒకవేళ వాటికి సమాధానం దొరికితే దాని గొప్పదనమేంటి అనే ఆసక్తికర లైన్స్‌తో మొదలైన టీజర్‌లో ఒక ఊరిలో పడ్డ ఉల్క ప్రభావం ఆ ఊరిపై ఎలా మార్పులు చూపించింది. ఊహించని విధంగా అక్కడ మారిన పరిణామాలు.. వాటికి సమాధానంగా ఎదురొడ్డి నిలిచిన పవర్ఫుల్ వ్యక్తిగా ఆది సాయికుమార్ స్టన్నింగ్‌గా కనిపిస్తున్నాడు. అలాగే శ్రీచరణ్ పాకాల సంగీతం టీజర్‌లో మరింత ఎఫెక్టివ్‌గా ఉందని చెప్పాలి. టీజర్‌లోనే ఇంత ఉంటే.. ట్రైలర్‌లో ఎలా ఉంటుందో చూడాలి. ఈ టీజర్ విఎఫ్ఎక్స్ వర్క్ మాత్రం ఇంకా ఇంప్రూవ్ చేయాల్సింది. సినిమాటోగ్రఫీ బాగానే ఉంది. సినిమాని షైనింగ్ పిక్చర్స్ నిర్మిస్తోంది. అతి త్వరలోనే రిలీజ్‌కి తీసుకొస్తారట.

## ఓటీటీకి వచ్చేస్తున్న 'జింఖానా'

గత ఏడాది మళయాళం సహా తెలుగులోనూ సూపర్ హిట్ అందుకున్న యువ హీరో నెస్లన్. ఆ సినిమా 'ప్రేమలు'. ఈ యంగ్ హీరోనుంచి వచ్చిన మరో కామెడీ డ్రామా "జింఖానా". గత ఏప్రిల్ 25న థియేటర్స్‌లో విడుదలకి వచ్చింది. తెలుగులోనూ మాదిరిగానే ఆడిన ఈ కామెడీ బాక్సింగ్ డ్రామాని ఖలీద్ రెహమాన్ దర్శకత్వం వహించారు. ఫైనల్‌గా ఈ చిత్రం ఓటిటి రిలీజ్ డేట్‌ని ఫిక్స్ చేసుకుంది. ఈ చిత్రాన్ని ఓటిటి సంస్థ సోనీ లైవ్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో మళయాళం సహా తెలుగులోనూ అందుబాటులోకి రానుంది. అయితే జూన్ 13నుంచి సినిమా అందుబాటులో ఉండనున్నట్టుగా సోనీ లివ్ వారు కన్ఫర్మ్ చేశారు. సో ఈ చిత్రాన్ని థియేటర్స్‌లో మిస్సైనవాళ్లు ఓటీటీలో చూడొచ్చు.




# ముగింపుకొచ్చిన మోగ్లీ



యాంకర్ సుమ, రాజీవ్ కనకాల వారసుడు రోషన్ కనకాల తొలి చిత్రం బబుల్ గమ్‌లో మంచి నటనతో మెప్పించాడు. ప్రస్తుతం 'మోగ్లీ 2025'లో నటిస్తున్నాడు. చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ 'కలర్ ఫోటో' డైరెక్టర్ సందీప్ రాజ్ డైరెక్టర్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతిప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ మారేడుమిల్లిలో బిగ్ క్లైమాక్స్ యాక్షన్ షెడ్యూల్ పూర్తి చేశారు. 15 రోజులపాటు జరిగిన షెడ్యూల్‌లో మాసివ్ యాక్షన్ సీక్వెన్స్‌లని షూట్ చేశారు. క్లైమాక్స్ సీక్వెన్స్‌లో రోషన్ కనకాల రిస్క్‌తో కూడిన యాక్షన్ స్టంట్స్‌ని పెర్ఫార్మ్ చేశాడట. ఈ సీన్స్ సినిమాలో మేజర్ హైలెట్‌గా ఉంటాయట. మారేడుమిల్లిలో మూడో షెడ్యూల్ పూర్తి చేశారు. ఇంకొక్క షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. ఈ నెలలోనే టీజర్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాలో విజువల్స్, యాక్షన్, మ్యూజిక్ ఆడియన్స్‌కి కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుందట. ఈ చిత్రంతో సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్‌గా ఆరంగేట్రం చేస్తోంది. రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. కాలభైరవ సంగీతం. ఈ ఏడాది చివరలో రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారట మేకర్స్.

# అట్లీ.. అర్జున్.. ఇప్పుడు దీపిక




అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ భారీ ప్రాజెక్టుకు సన్నాహాలు జరుగుతోన్న విషయం తెలిసిందే. అల్లు అర్జున్ పుట్టినరోజును పురస్కరించుకొని ఏప్రిల్ 8న టీమ్ దీనిని అధికారికంగా ప్రకటించింది. సన్ పిక్చర్స్ నిర్మాణసంస్థపై భారీ బడ్జెట్‌తో ఇది నిర్మితంకానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, టీమ్ తాజాగా ఒక ఆసక్తికర ప్రకటన విడుదల చేసింది. ఇందులో హీరోయిన్‌గా ఎవరు కనిపించనున్నారో టీమ్ ప్రకటించింది. బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె.. ఇందులో బన్నీకి జోడీగా కనిపించనున్నారని చెప్పింది. ఈ మేరకు స్పెషల్ వీడియో షేర్ చేసింది.

'పుష్ప' తర్వాత అల్లు అర్జున్ నటిస్తోన్న చిత్రమిదే. అల్లు అర్జున్ 22వ ప్రాజెక్ట్‌గా ప్రచారంలో ఉంది. సమాంతర ప్రపంచం, పునర్జన్మల కాన్సెప్ట్ ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ సినిమాగా ఇది ముస్తాబు కానున్నట్టు ప్రచారం జరుగుతోంది. దీనికోసం చిత్రబృందం ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించే పనిలో ఉంది. హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థ ఈ సినిమా కోసం రంగంలోకి దిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో నిర్మితంకానున్న సినిమా ఈ యేడాది ద్వితీయార్ధంలోనే చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. దీపికా పదుకొణె విషయానికి వస్తే.. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆమె 'కల్కి 2898 ఏడీ'తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. గతేడాది విడుదలైన ఆ చిత్రంతో తెలుగు సినీ ప్రియులను ఆకట్టుకున్నారు. తాజాగా సన్ పిక్చర్స్ విడుదల చేసిన వీడియోను చూస్తే.. ఈమె పాత్ర విభిన్నంగా ఉండనుందని తెలుస్తోంది. దీపికపై యాక్షన్ సన్నివేశాలు సైతం చిత్రీకరించనున్నట్లు అర్థమవుతోంది.




# కుబేర డబ్బింగ్ చెప్పేసిన నాగ్




అక్కినేని వారి ఇంట ప్రస్తుతం పెళ్లి హడావుడి కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తన చిన్న కొడుకు అఖిల్ అక్కినేని వివాహాన్ని నాగార్జున ఘనంగా జరిపి మరో బాధ్యత తీర్చుకున్నారు. ఇంత హడావుడిలోనూ నాగార్జున సినిమాలని కూడా బ్యాలన్స్‌గా కొనసాగిస్తూ పర్ఫెక్ట్ ఫ్యామిలీ మ్యాన్‌గా దూసుకెళ్తున్నారు. నాగార్జున నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల కలయికలో తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రం 'కుబేర'. నాగార్జున పాత్రకి డబ్బింగ్ మొత్తాన్ని పూర్తిచేసి కుబేరకి తన భాద్యత ముగించేశాడట. ఇక నెక్స్ట్ మిగతా పనులన్నీ సినిమాకి జరగనున్నాయి. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించగా రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. అలాగే పాన్ ఇండియా లెవెల్లో ఈ సినిమా జూన్ 20న విడుదల కాబోతుంది.

## సినీ పరిశ్రమ సమస్యలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఇటీవల పలుపరిణామాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే టాలీవుడ్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల సెక్టార్ల నుంచి 30మంది సభ్యులతో ఈకమిటీ ఏర్పడింది. ఈ ప్రత్యేక కమి టీకి చైర్మన్‌గా తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ వ్యవహరించనున్నారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ కన్వీనర్‌గా ఉండనున్నారు. నిర్మాతల విభాగం తరపున దామోదర ప్రసాద్, దిల్‌రాజు, ప్రసన్న కుమార్, సి.కల్యాణ్, రవికిషోర్, రవి శంకర్, నాగవంశీ, దానయ్య, స్వప్న దత్, సుప్రియ ఇందులో సభ్యులుగా ఉన్నారు. మే 30న తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం విశాఖ వేదికగా జరిగింది. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలను పరిష్కరించడానికి మూడు రంగాల (నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్స్) నుంచి ప్రాతినిధ్యం వహించే 30 మంది సభ్యులతో కూడిన అంతర్గత కమిటీని నియమించాలని నిర్ణయించింది. ఈమేరకు తాజాగా ఆ కమిటీ వివరాలను వెల్లడించింది.

